జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## జగన్ రెడ్డి కొవ్వు కరిగించాల్సిన బాధ్యత ప్రజలదే

ఆముదాలవలస ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

9లో



# 'ఫ్యాను'కు ఉక్కపోత

- ఎన్డీఏకు 112?
- వైకాపాకు 62?
- వైసీపీకి రెడ్లు దూరం?
- వాలంటీర్ల పెత్తనమే దానికి కారణం
- బాబు పదివేల హామీతో వాలంటీర్లు తటస్థం
- ద్వితీయ శ్రేణి నేతల అసంతృప్తి
- మహిళల ఓట్లపైనే ఆశ
- బీజేపీ ఉన్న చోట మైనారిటీలు వైసీపీ వైపే
- టీడీపీ పోటీ చేసే స్థానాల్లో మైనారిటీలు ఆ పార్టీ వైపే
- క్రైస్తవుల ఓట్లలోనూ చీలిక
- 40 శాతం మంది టీడీపీ-జనసేన వైపే
- ఐప్యాక్ నివేదిక పేరుతో సోషల్‌మీడియాలో చర్చ

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం ఖాయమని వైసీపీ సలహా బృందాలు భావిస్తున్నాయా? వైసీపీకి మానసిక మద్దతుదారుగా ఉన్న రెడ్డి సామాజికవర్గం ఇప్పుడు ఆ పార్టీకి దూరమయిందా? వాలంటీర్ల రాకతో తమ పలుకుబడి పలచనయిందన్న ఆగ్రహంతో ఉందా? రెక్కలుముక్కలు చేసుకుని జగనన్నను గెలిపించినా, తమకు నయాపైసా ఉపయోగం లేదని వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు అసంతృప్తితో ఉన్నారా? చివరకు క్రైస్తవుల ఓట్లలో కూడా చీలిక వచ్చిందా? తమను వాలంటీర్లే ఒడ్డున పడేస్తారన్న ధీమాతో ఉన్న వైసీపీకి, ఇప్పుడు ఆ వాలంటీర్లు కూడా చేయిచ్చేందుకు సిద్ధవుతున్నారా? చంద్రబాబు ప్రకటించిన పదివేల రూపాయల హామీ, వారిని తటస్థులను చేసిందా? ఏతావాతా వైసీపీ సంతృప్తికర స్థానంలో.. అంటే 62 స్థానాలతో విపక్షంగా మారనుందా?.. ఇదీ ఐ ప్యాక్ ఇచ్చిందంటూ సోషల్‌మీడియాలో జరుగుతున్న చర్చ.

వైసీపీకి మార్గదర్శి, ఆ పార్టీకి సలహా-సూచనలిచ్చే ఐ ప్యాక్ సైతం.. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందన్న నివేదిక ఇచ్చిందన్న చర్చ సోషల్‌మీడియాలో ఆసక్తికరంగా సాగుతోంది. ఎప్పటికప్పుడు జనక్షేత్రంలో ఉంటూ, జనంనాడిని పార్టీకి నివేదించే ఐ ప్యాక్.. తాజా ఎన్నికల్లో ప్రజానాడిని పార్టీ నాయకత్వానికి సమర్పించిందన్న కథనాలు సోషల్‌మీడియాలో వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రకా



రంగా ఎన్డీఏ కూటమికి 112, వైసీపీకి 62 సీట్లు వస్తాయని, వైసీపీకి 8 పార్లమెంటు స్థానాలు వస్తాయంటూ తన నివేదికలో పేర్కొన్నట్లు కథనాలు వస్తున్నాయి.

ఆ ప్రకారంగా మహిళల్లో అత్యధిక శాతం వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారని, మిగిలిన ఇతర వర్గాలన్నీ కూటమి వైపే చూస్తున్నాయన్న నివేదిక ఇచ్చినట్లు మిగతా.. 2లో





## చట్టసభల్లో మగవారితో సమానంగా
# మహిళల ప్రాతినిధ్యం

- సైకో రెడ్డి మళ్లీ వస్తే రాష్ట్రంలో నుంచి పారిపోవాల్సిందే
- డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకూ వడ్డీలేని రుణాలు
- గుక్కెడు నీళ్లివ్వడం చేతకాని సీఎం...గంజాయి, మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నాడు.
- ఆడబిడ్డలను సంపన్నులను చేసే బాధ్యత తీసుకుంటాం
- సైకో జగన్‌ను తరిమికొడితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- సంపద సృష్టి టీడీపీకే సాధ్యం....పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాం
- గజపతినగరం ఆడబిడ్డలతో ముఖాముఖిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



గజపతినగరం,మహానాడు:
అధికారంలోకి రాగానే నా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ రూ. 10 లక్షల వర్తింపజేస్తామని హామీ ఇస్తున్నా. ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు. మహిళా సాధికారత టీడీపీతోనే సాధ్యమైంది. ఈ గజపతినగరంలో నా ఆడపడుచుల హుషారు చూస్తుంటే సంతోషంగా ఉంది. మగవారితో ఏ విషయంలోనూ మహిళలు తక్కువకాదు. గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుని భారీ మెజారిటీతో గెలిపించండి. మోసగాళ్లు రకరకాల మాయ మాటలు చెబుతారు.

మరోసారి నమ్మి మోసపోవద్దు. ఆడబిడ్డలకు పుట్టిల్లు తెలుగుదేశం పార్టీ. 1986లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. కానీ నేడు జగన్ రెడ్డి చెల్లికి ఆస్తిలో హక్కు ఇవ్వకుండా అప్పు ఇచ్చాడు. మహిళలు చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని అన్న ఎన్టీఆర్ మహిళా వర్సిటీ స్థాపిం చారు. ఇంట్లో ఉండే ఆడవారిని రాజకీయాల్లోకి తెచ్చారు. మహిళలు చదువుకోవాలని నేను ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కిలోమీటర్లకు మిగతా.. 2లో


**చేనేతను ప్రోత్సహిస్తా..** సుజనా చౌదరి తరువాయి 3లో

**మళ్లీ తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత** తరువాయి 3లో

**మేం రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు** నారా చంద్రబాబు నాయుడు తరువాయి 3లో

**మాతృభూమికి సేవ చేసే అవకాశం రావడం దైవ నిర్ణయం** తరువాయి 6లో

**వెయ్యి ఎకరాల గర్భామ్ మాంగనీస్ మైన్‌ను దోపిడీ చేస్తున్న బొత్స కుటుంబం** తరువాయి 6లో




## ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాలలపై
# నిషేధం

- మోతాదుకు మించి క్రిమిసంహారకాలు
- ఎవరెస్ట్ మసాల దినుసుల్లో మోతాదుకు మించి ఇథిలీన్ ఆక్సైడ్
- హాంకాంగ్ ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ,మహానాడు:
భారత్‌కు చెందిన ప్రముఖ మసాలల తయారీ సంస్థలు ఎవరెస్ట్ ఫుడ్స్, ఎండిహెచ్లకు హాంకాంగ్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. ఆ రెండు కంపెనీలకు చెందిన మసాల ఉత్పత్తుల్లో క్రిమిసంహారకాలు మోతాదుకు మించి ఉన్నాయని స్పష్టం చేసింది. ఎవరెస్ట్ మసాల దినుసుల్లో ఇథిలీన్ ఆక్సైడ్ మోతాదుకు మించి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని సింగపూర్ ప్రభుత్వం గత వారం తెలిపింది.
తాజాగా హాంకాంగ్ సెంటర్ మిగతా.. 2లో

# పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ నామినేషన్

- పవన్ కళ్యాణ్ అయిదేళ్ళ సంపాదన రూ.114.76 కోట్లు
- ప్రభుత్వానికి చెల్లించిన పన్నులు రూ.73.92 కోట్లు
- అందచేసిన విరాళాలు రూ.20 కోట్లు
- అప్పులు రూ.64.26 కోట్లు

పిఠాపురం,మహానాడు
జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంలో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు తెలిపారు. గత అయిదేళ్ళలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300 కోట్లు. ఇందుకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875 కోట్లు, జీఎస్టీకి రూ.28,84,70,000 చెల్లించారు.

పవన్ కళ్యాణ్‌కి అప్పులు రూ.64,26,84,453 కోట్లు




ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453 కోట్లు, వ్యక్తుల మిగతా.. 2లో

## ఒకే ఆరోపణలపై రెండుసార్లు
# ఎలా సస్పెండ్ చేస్తారు?

- అవి నోట్‌ఫైల్‌లో ఏవీ?
- నాలుగుసార్లు చార్జిషీట్ వేయడాన్ని ఎలా సమర్థించుకుంటారు
- జగన్ సర్కారుపై క్యాట్ ప్రశ్నల వర్షం
- ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కేసు విచారణ 29కి వాయిదా

అమరావతి,మహానాడు:
ఏపీ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావు కేసు ఈనెల 29 కు వాయిదా పడింది. తనపై రెండవ సారి సస్పెన్షన్ విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఏబీ వెంకటేశ్వర రావు ఆశ్రయించారు..

దీనిపై మంగళవారం విచారణకు రాగా... ఒకే ఆరోపణలపై రెండవ సారి ఎలా సస్పెండ్ మిగతా.. 2లో







## 'ఈసీ'రియస్
# ఇద్దరు ఐపిఎస్‌లపై వేటు

- నిఘా దళపతి పీఎస్సార్, బెజవాడ సీపీ తాతా బదిలీ
- ఎన్నికలతో సంబంధం లేని చోట పోస్టింగ్
- సీఈసీ ఆదేశాలు
- ఇక మిగిలింది సీఎస్, డీజీపీలే
- డీజీపీపై వేటు వేయకుండా నిఘా దళపతితో సరిపెడతారా?
- సీఎస్‌పై బదిలీ వేటు ఎప్పుడు?
- కూటమి నేతల అసంతృప్తి
- ఈసీ చర్యలతో ఐఏఎస్-ఐపిఎస్‌లలో వణుకు
- డీఎస్పీ, జేసీ, సీఐలలో ఆందోళన
- వైసీపీకి పనిచేస్తే వేటేనని ఈసీ సంకేతాలు
- తమను వైసీపీ కాపాడలేదని భయాందోళన
- న్యూట్రల్‌గా ఉండాలని డీఎస్పీ, సీఐల నిర్ణయం

(అన్వేష్)

**విజయవాడ:**అనుకున్నదే జరుగుతోంది. కాకపోతే కొంచెం ఆలస్యంగా. ఇంటలిజన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణా తాతాపై ఎన్నికల సంఘం ఎట్టకేలకు బదిలీ వేటు వేసింది. వీరిద్దరికి ఎన్నికల ప్రక్రియతో సంబంధం లేని పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

నిజానికి ఎన్డీఏ కూటమి చాలారోజుల నుంచి.. ఇన్చార్జి డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, ఇంటలిజన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024

# ఇద్దరు ఐపిఎస్‌లపై వేటు

(మొదటిపేజీ తరువాయి..)

సీపీ కాంతిరాణా తాతాతోపాటు.. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్న ముగ్గురు డీఎస్పీలు, మరికొందరు పోలీసు అధికారు లను, ఎన్నికల వరకూ ఆ బాధ్యతల నుంచి తప్పించాలని ఈసీకి ఫిర్యాదు చేసింది.

బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అయితే.. ఎవరిని తప్పించాలన్న జాబితాతోపాటు, ఎవరు సమర్ధులన్న జాబితా కూడా సమర్పించారు. చిత్తూరు జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి మనుషులుగా ముద్రపడి, ప్రకాశం-నెల్లూరు జిల్లాలకు బదిలీ అయిన డీఎస్పీలపైనా చర్యలు తీసుకోవాలని, కూటమి ఫిర్యాదు చేసింది. వారికి ఒంగోలు వైసీపీ అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆ జిల్లాలకు పోస్టింగు ఇప్పించారని ఆరోపిం చింది.

ప్రధానంగా సీఎస్ జవహర్‌రెడ్డి పెన్షన్ల విషయంలో, ఈసీ ఆదేశాలు ఉల్లంఘించి జగన్ పార్టీకి మేలు చేసే నిర్ణయాలు తీసుకున్నారంటూ ఫిర్యాదు చేసింది. ఇక ఇంటలిజన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ జరుగు తోందని ఫిర్యాదు చేసింది.

అయితే విచిత్రంగా కీలకమైన నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో ఉన్న సీఎస్ జవహర్‌రెడ్డి, ఇన్చార్జి డీజీపీ రాజేంద్ర నాథ్‌రెడ్డిని తొలగించకుండా.. ప్రత్యక్షప్రమేయం లేకుండా, కేవలం తెరవెనుక నిర్ణయాలు తీసుకునే ఇంటలిజన్స్ చీఫ్‌ను తప్పించడమే ఆశ్చర్యం. నిజానికి దేశంలో ఏ ఎన్నికలయినా ఇన్చార్జి డీజీపీ ఆధ్వర్యంలో జరగవు. అలా జరిగిన దాఖలాలు కూడా లేవు.

పోలింగ్ తేదీ దగ్గరపడుతున్నప్పటికీ.. ఎన్నికల సంఘం ఇప్పటిదాకా డీజీపీ నియామక ప్రక్రియపై సీరియస్‌గా దృష్టి సారించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అయితే సీఎస్‌ను తొలగించిన తర్వాత, డీజీపీ నియామక ప్రక్రియపై దృష్టి సారిస్తారని, కొత్త సీఎస్ మాత్రమే డీజీపీని నిర్ణయించవచ్చు, లేదా ఈసీనే నేరుగా నియమించవచ్చని అధికార వర్గాలు చెబు తున్నారు. తాజాగా ఇద్దరు కీలక ఐపిఎస్ అధికారులపై బదిలీ వేటుతో.. ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే, ఐఏఎస్-ఐపిఎస్ వర్గాల్లో సహజంగానే ఆందోళన మొదలయింది. జాయింట్ కలెక్టర్, డీఎస్పీ, సీఐ, స్థాయి అధికారుల్లో అయితే భయం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఎన్డీఏ నేతల ఫిర్యాదు ఎదుర్కొంటున్న ఈ స్థాయి అధికారులు, తమపై ఎప్పుడు వేటు పడుతుందో తెలియక బిక్కుబిక్కు మంటున్నారు. ఈ విషయంలో మంత్రులు-ఎమ్మెల్యేలను ఆశ్రయించినా తామేమీ చేయలేమని చేతులెత్తేయడంతో, ఏం చేయాలో తెలియక తలపట్టుకుంటున్న పరిస్థితి.

ప్రభుత్వంలో ఉన్న పార్టీకి ఎంత అనుకూలంగా పనిచేసినా.. ఎన్నికల సమయంలో తమపై చర్యలు తీసుకుంటే ఎవరూ కాపాడలేరన్న విషయం, వారికి ఇప్పుడు ఇద్దరు ఐపిఎస్ అధికారులపై వేటుతో బోధపడినట్లు వారి మాటలు స్పష్టం చేస్తున్నాయి. ఈసీ తాజా చర్యలతో ఎన్నికల సమయంలో తటస్థంగా ఉండాలన్న మానసిక భావన వారిలో కనిపిస్తోంది.

ఎందుకంటే ఒకవేళ కొత్త ప్రభుత్వం వస్తే తమకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వదని, మళ్లీ కొత్త పోస్టింగులు వచ్చేంతవరకూ జీతం కూడా రాని దయనీయ పరిస్థితిని, గతంలోనే చూసినందున.. వైసీపీ సర్కారుకు అనుకూలంగా పనిచేయ కూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది.

'ఇప్పుడు ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేసి ఈసీ ఆగ్రహానికి గురైతే, రేపు వచ్చే టీడీపీ ప్రభుత్వం మాకు పోస్టిం గులు ఇవ్వకుండా వేధిస్తుంది. అదే ఇప్పుడు న్యూట్రల్‌గా ఉంటే రేపు ప్రభుత్వం మారితే కనీసం లూప్‌లైన్‌లోనయినా ఉద్యోగం చేసుకోవచ్చు. పోస్టింగ్ లేకుండా ఏళ్ల తరబడి వెయిటింగ్‌లో ఉన్న మా వాళ్ల బాధలు చూస్తున్నాం కదా? నెలజీతం రాకపోతే కష్టమవుతుంది.

అందుకే ఆ బాధ లేకుండా ఉండాలంటే, ఎన్నికల్లో న్యూట్రల్‌గా పనిచేయడమే మంచిది. ఇప్పుడు మాపై ఈసీ చర్యలు తీసుకుంటే మమ్మల్ని వైసీపీ ప్రభుత్వం గానీ, మాకు పోస్టింగు ఇప్పించిన ఎమ్మెల్యేలు గానీ ఎవరూ కాపాడలేరన్న విషయం ఈరోజు మరోసారి తేలింద"ని ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన డీఎస్పీ ఒకరు వ్యాఖ్యానించారు.



# 'ఫ్యాను'కు ఉక్కపోత

(మొదటిపేజీ తరువాయి..)

ప్రచారం జరుగుతోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకూ క్రైస్తవులంతా గంపగుత్తగా వైసీపీకే ఓటేస్తారన్న భావన, భ్రమే అని తేలిందట.

స్థానిక అభ్యర్థులు, పార్టీల ఆధారంగా క్రైస్తవులు చీలిపోయా రని, ఆ ప్రకారంగా 40 శాతం మంది క్రైస్తవులు టీడీపీ-జనసేన వైపే ఉన్నారని నివేదించినట్లు చెబుతున్నారు. ప్రధానంగా కిందిస్థాయి, మధ్య స్థాయి క్రైస్తవులు ధరలు-నిరుద్యోగం వంటి కారణాలతో జగన్ సర్కారుకు వ్యతిరేకంగా ఉన్నట్లు తేలిందట. అయితే బీజేపీ పోటీ చేసే నియోజకవర్గాల్లో మాత్రం వైసీపీ లేదా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారని తన నివేదికలో పేర్కొందట.

అటు ముస్లిం వర్గాలు కూడా అధికార పార్టీ పట్ల విముఖం గానే ఉన్నారట. కడప, గుంటూరు, కర్నూలు, నంద్యాల వంటి ముస్లిం ప్రభావిత నియోజకర్గాల్లో సైతం అధికారపార్టీకి, ముస్లిం వర్గాల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తోందట. అయితే బీజేపీ పోటీ చేసే నియోజకవర్గాల్లో మాత్రం వారు వైసీపీ వైపే చూస్తున్నారట. టీడీపీ-జనసేన పోటీ చేసే నియోజకవర్గాల్లో మాత్రం పూర్తి స్థాయిలో ఆ పార్టీలకే మద్దతునిస్తున్నట్లు తన నివేదికలో పేర్కొన్నట్లు చెబుతున్నారు.

ఇక వైసీపీకి మానసిక మద్దతుదారుగా ఉన్న రెడ్డి సామాజికవర్గం కూడా.. అధికార పార్టీకి దూరంగా ఉన్నారని పేర్కొనడం ఆశ్చర్యకర పరిణామం. దానికి కారణం వాలంటీర్ల వ్యవస్థేనట. గ్రామాల్లో ప్రభావితం చేసే రెడ్లు ఎన్నికల సమయంలో పార్టీకి దూరంగా ఉంటే ప్రతికూల ఫలితాలు ఖాయమని నివేదించిందట.

వాలంటీర్ల వ్యవస్థ రాకముందు గ్రామాల్లో తమకు గౌరవం - విలువ ఉండేదని, వారు వచ్చిన తర్వాత తమకు కించిత్తు గౌరవం కూడా లేదన్న ఆగ్రహంతో రగిలిపోతున్నారట. టీడీపీ ప్రభుత్వం ఎన్నోసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ, గ్రామాల్లో తమ విలువ తగ్గలేదన్నది రెడ్ల భావన. కానీ జగన్ వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి తమ గౌరవాన్ని దెబ్బతీశారన్న ఆగ్ర హంతో రగిలి పోతున్నారని తన నివేదికలో పేర్కొందట. అయితే కులాభి మానంతో పోలింగ్ రోజు వైసీపీకి మాత్రం ఓటు వేసి, ఇంటికి పరిమితం కావాలన్న నిర్ణయానికికొచ్చినట్లు చెబు తున్నారు.

అంటే గత ఎన్నికల్లో మాదిరిగా గెలుపు భారం మీద వేసుకుని, చేతి చమురు వదిలించుకోకూడదన్న నిర్ణయానికి వచ్చి నట్లు తేలిందట. జగన్ ప్రభుత్వం వాలంటీర్లను నెత్తిన పెట్టు కుంది కాబట్టి, వాళ్లే గెలిపిస్తారన్న భావనతో రెడ్డి నేతలు మౌనంగా ఉండటం వల్ల... పోలింగ్‌రోజు కొంపకొల్లేరవు తుందన్న ఆందోళన వ్యక్తం చేసిందట.

పోనీ అటు వాలంటీర్లు ఏమైనా, పూర్తి స్థాయిలో పార్టీకి మద్దతునిస్తున్నారా అంటే అదీ లేదట. చంద్రబాబునాయుడు వాలంటీర్లకు పదివేల రూపాయం జీతం ప్రకటించక ముందు వరకూ, వాలంటీర్లలో 80 శాతం వైసీపీ కోసమే పనిచేయాలని నిర్ణయించుకున్నారట. అయితే ఎప్పుడైతే చంద్రబాబు పదివేల రూపాయల జీతం ఇస్తామని ప్రకటించారో, అప్పటినుంచి వాలంటీర్ల వైఖరిలో సమూల మార్పులు వచ్చినట్లు ఆ సంస్థ నివేదిక ఇచ్చిందని ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు పదివేల రూపాయల జీతం ప్రకటనతో, 80 శాతం మంది వాలంటీర్లు తటస్థంగా ఉండాలని, పోలింగ్ రోజు అసలు ఎవరికీ అందుబాటులో లేకుండా ఉండాలని నిర్ణయించుకున్నారన్న నివేదిక ఇచ్చిందట.

వైసీపీ ద్వితీయ స్థాయి నేతల్లో కూడా తీవ్రమైన అసంతృప్తి ఉన్నట్లు ఆ నివేదిక తేల్చిందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకూ తమకు ఒక్క లోను కూడా ఇవ్వలేదని, చిన్న పనులు కూడా జరగలేదని, భాగస్వామ్యంతో చేసిన పనులకు బిల్లులివ్వలేదన్న ఆగ్రహం వారిలో బలంగా ఉందట. వైసీపీ అధికారంలో ఉన్నా తమకెలాంటి లాభం లేదుకాబట్టి, దానికోసం కష్టపడి టీడీపీకి ఎందుకు శత్రువు కావాలన్న ధోరణి గ్రామాల్లో కనిపిస్తోందట. కాగా మహిళలు మాత్రం సంక్షేమ పథకాలతో, వైసీపీకి అనుకూలంగా ఉన్నారని పేర్కొందట. గ్రామాల్లో మహిళలు వైసీపీ వైపు 50 శాతం మంది ఉండగా, పట్టణాల్లో కేవలం 30 శాతం మహిళలే వైసీపీ వైపు ఉన్నారన్నది ఆ నివేదిక సారాంశమట. అయితే ఈ అనుకూలత శాతం.. పోలింగ్ నాటికి మరింత తగ్గే ప్రమాదం ఉందని, గెలిచే పార్టీకే ఓటేద్దామన్న భావన ఉంటే మాత్రం, మహిళల మద్దతుపై పార్టీ ఆశలు వదులుకోవాల్సిం దేనని స్పష్టం చేసిందట. అయితే ఐప్యాక్ నివేదిక అధికారికంగా వెలువడలేదు. గతంలో కూడా ఇదేవిధంగా అది ఇచ్చిన నివేదికలంటూ దానిపై సోషల్ మీడియాలో చర్చ జరిగిన విషయం తెలిసిందే.

## సుజనా, చిన్ని విజయం కోసం ప్రచారం

విజయవాడ, మహానాడు: విజయవాడ పశ్చిమలో సుజనాచౌదరి విజయం కోసం టీడీపీ మాజీ కార్పొరేటర్, 41,42 డివిజన్ల క్లస్టర్ ఇన్‌చార్జ్ యేదుపాటి రామయ్య మంగళవారం ప్రచారం నిర్వహించారు. విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని, పశ్చిమలో సుజనాను గెలిపిం చాలని ఇంటింటికీ తిరిగి అభ్యర్థించారు. రామయ్య వెంట బూత్ ఇన్‌చార్జ్‌లు నెలకుర్తి వెంకటరావు, అన్నాబత్తిన శ్రీనివాస్, మైనంపాటి రమేష్, కాశీ, పత్చువ మల్లికార్జున, వెంకట్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో మగవారితో సమానంగా మహిళల ప్రాతినిధ్యం

(మొదటిపేజీ తరువాయి..)

ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కిలోమీటర్లకు ఒక హైస్కూలు, ప్రతి మండ లానికీ జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్ కో ఇంజనీరింగ్ కాలేజ్, ప్రతి జిలాకో మెడికల్ కాలేజీతో పాటు వందలాది ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చాను. మహిళలకు విద్యారంగం, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఒకప్పుడు ఆడపిల్లలు కట్నాలు ఇచ్చేవారు. ఇప్పుడు ఆడపిల్లలకు రివర్స్ లో కట్నాలు ఇస్తున్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని డ్వాక్రా వ్యవస్థ తెచ్చాను. మనం అధికారంలోకి రాగానే డ్వాక్రాను



బలోపేతం చేసి అక్కచెల్లెమ్మలను లక్షాధికారులను చేస్తాను. 1997లో బాలికా శిశు సంరక్షణ పథకం తెచ్చి పుట్టిన ఆడబిడ్డ పేరున రూ. 5 వేలు డిపాజిట్ చేశాం. ఆ చిన్నారి పెద్దయ్యాక ఆ డబ్బు ఇచ్చి ఆదుకున్నాం. 8,9,10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లిచ్చాం. మహిళల పేరు మీదనే ఇళ్ల పట్టాలు, రైతుబజార్లు, ఇసుక ర్యాంపుల నిర్వహణ అప్పగించాం.

మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతిని నియమించాం. రూ. 8,500 కోట్ల డ్వాక్రా రుణమాఫీ చేశాం. రూ. 10,000 కోట్లు పసుపు కుంకుమ కింద ఇచ్చాం. నా అక్కచెల్లెమ్మలకు సమాన న్యాయం చేయాలని పదివేలు ఇచ్చాం. కానీ జగన్ రెడ్డి మాయ మాటలు నమ్మి డ్వాక్రా మహిళలు ఐస్ అయ్యారు. ఈసారి తప్పు జరగనివ్వొద్దు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరగలేదు. రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్నాడు. నేను మీ ఆదాయంతో పాటు జీవన ప్రమాణాలు పెంచాను. వడ్డీ లేని రుణాలు ఇచ్చాను. కానీ నేడు ఆ రుణాలు ఇస్తున్నారా? భవిష్యత్ లో రూ. 10 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇస్తున్నారు.

మరోవైపు మహిళలకు దీపం పథకం కింద 65 లక్షల గ్యాస్ కలెక్షన్లు ఇచ్చాం. మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఉచితంగా శానిటరీ న్యాప్కిన్లు అందజేశాం. అన్న అమృత హస్తం కింద గర్భిణులకు, బాలింతలకు పౌష్టికా హారం ఇచ్చాం. నవజాత శిశువులకు బేబీ కిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్, బాలామృతం అందించాం. సామాహిక శ్రీమం తాలు చేశాం. పెళ్లికానుకలు ఇచ్చాం. శాశ్వతంగా మీకు రుణపడి ఉండాలని తల్లికి వందనం పెట్టాం. మేము మహిళాభ్యున్నతికి అమలు చేసిన 22 పథకాలను జగన్ రెడ్డి కక్షపూరితంగా రద్దు చేశాడు. చట్టసభల్లో పురుషులతో సమా నంగా మహిళలతో ప్రాతినిధ్యం వహించే రోజులొస్తాయి.

### సైకో సీఎంతో అన్నీ కష్టాలే

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని రేట్లు పెరిగిపోయాయి. మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచాడు. ధరల పెంపుతో పేద, మధ్యతరగతిని రోడ్డున పడేశాడు. ఈ ఐదేళ్లలో ఒక్కరికి ఉద్యోగం లేదు. జాబ్ క్యాలెండర్ లేదు. డీఎస్సీ లేదు. ఈ సైకో వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనం? జే బ్రాండ్స్ లిక్కర్, గంజాయి వల్ల యువత భవిష్యత్ ప్రశ్నార్థకమవుతోంది. గంజాయి తీసుకున్న వాడికి భార్య, తల్లికి కూడా తేడా తెలీదు.

ఈ ఐదేళ్లలో మహిళలపై దాడులు పెరిగాయి. 80 శాతం మహిళలు అదృశ్యమయ్యారు. లైంగిక వేధింపులు 35 శాతం , దాడులు 32 శాతం పెరిగాయి. భవిష్యత్ లో బాదుడు లేని సంక్షేమం ఇస్తాం. ఆదాయం పెంచుతాం. గజపతి నగరంలో వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటాం. పరిశ్రమలు తెచ్చి మీ పిల్లలకు ఉద్యోగాలు ఇస్తాం. సంక్షేమం, అభివృద్ధిని సైకో రెడ్డి విస్మరించడం వల్ల రాష్ట్రం భ్రష్టుపట్టి పోయింది.

### మహాశక్తి...మహిళా శక్తి

మహిళలను ఆదుకునేందుకే సూపర్ సిక్స్ తెచ్చాం. భవిష్యత్ కు గ్యారంటీ పేరుతో మహాశక్తి పథకానికి రూపకల్పన చేశాం. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, 3 గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత అందించబోతున్నాం. అమ్మఒడి పేరుతో జగన్ రెడ్డిలా మోసం చేయడం మనకు అలవాటు లేదు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరినీ చదివించాలని తద్వారా వారి జీవితాలు బాగుపడతాయని నేను ఆలోచించాను.

ఆడపిల్లల రక్షణకు నేనే డ్రైవర్‌గా ఉండి నడిపిస్తా. ఆడబిడ్డలు తయారు చేసి వస్తువులను డ్వాక్రా బజార్లు పెట్టి దేశ విదేశాల్లో అమ్మించాం. ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో అన్ని గ్రామాలు, ఇళ్లకు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం. కేంద్రం ఇస్తానన్నా జలజీవన మిషన్ సద్వినియోగం చేసుకోవడంలేదు. నీరివ్వలేని ముఖ్యమంత్రి మద్యం మాత్రం డోర్‌డెలివరీ చేస్తున్నాడు. నా చిన్నప్పుడు మా ఊరిలో కరెంటు కూడా ఉండేదికాదు. ఆ ఇబ్బందులు కళ్లారా చూశాను కాబట్టి విద్యుత్ సంస్కరణలు తెచ్చి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తయారుచేశాను. నా ధ్యేయం పేదరికం లేని సమాజం .

### సంపద పంచి పేదల జీవితాల్లో వెలుగులు తెస్తా

సంస్కరణల ద్వారా సంపద సృష్టి టీడీపీకే సాధ్యం. పెంచిన ఆదాయం పేదలకు పంచి వారి జీవితాల్లో వెలుగులు తెస్తాను. నన్ను 40 ఏళ్లు గౌరవించారు. తెలుగుజాతిలో నాకిచ్చిన గౌరవం ఎవ్వరికీ ఇవ్వలేదు. ఈ సైకో రెడ్డి అందర్నీ ఇబ్బందులు పెడుతున్నాడు. నా శేష జీవితం ప్రజాసేవకే. రేయింబవళ్లు కష్టపడి పేదలను ఆదుకుంటాను. అమరావతి మొదలుపెట్టా . పోలవరం 72 శాతం పూర్తిచేశాను. రూ. 16 లక్షల కోట్ల ఎంవోయూలు చేసుకున్నాం. అధికారంలోకి రాగానే గజపతినగరం స్థానిక సమ స్యలను పరిష్కరిస్తాం. మగవారితో పోలిస్తే మహిళలు చాలా తెలివైన వారు. మీ సెల్ ఫోన్లో ఇంటి ఖర్చులు ఎంతవు తున్నాయో చూసుకోండి. మన ప్రభుత్వంలో ఎలా ఉంది. ..సైకో రెడ్డి ప్రభుత్వంలో ఎలా ఉందో చెక్ చేసుకోండి. సైకో ఇచ్చింది ఎంత ...బొక్కింది ఎంతో చూడండి. సైకో రెడ్డి మళ్లీ వస్తే రాష్ట్రంలో నుంచి పారిపోవాల్సిందే. భూ హక్కు చట్టం కింద మన ఆస్తులు కొట్టేసేందుకు స్కెచ్ వేశాడు. పట్టాదారు పాస్ బుక్ మీద జగన్ రెడ్డి పేరు వేయడమేంటి? మీ భూమి మీద సైకో పెత్తనమేంటి? సర్వే రాళ్లపై జగన్ రెడ్డి ఫోటోలు తీసేయండి. రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే" అని చంద్రబాబు నాయుడు అన్నారు.

# పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ నామినేషన్

(మొదటిపేజీ తరువాయి..)

నుంచి తీసుకున్నవి రూ.46,70,000 ఉన్నాయి.

### విరాళాలు రూ.20 కోట్లుపైనే

పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు.

వివిధ సంస్థలకు రూ.3,32,11,717 కోట్లు విరాళాలు అందచేశారు. ఆ వివరాలివి..

కేంద్రీయ సైనిక్ బోర్డు - రూ.1 కోటి
పి.ఎం. సిటిజెన్ ఆసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఫండ్ - రూ.1 కోటి
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి - రూ.50 లక్షలు
తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి - రూ.50 లక్షలు
శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ - రూ.30,11,717
పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ - రూ.2 లక్షలు

# ఒకే ఆరోపణలపై రెండుసార్లు ఎలా సస్పెండ్ చేస్తారు?

(మొదటిపేజీ తరువాయి..)

చేస్తారని ప్రభుత్వ న్యాయవాదిని బెంచ్ ప్రశ్నించింది. వేరే అంశాలు ఏవీ నోట్ ఫైల్‌లో లేవని బెంచ్ పేర్కొంది. ఛార్జ్ షీట్ నాలుగు సార్లు వేయడాన్ని ఏ విధంగా సమర్థించు కుంటారు అని ప్రశ్నించింది. అడ్వకేట్ జనరల్ వాదనతో సంబంధం లేకుండా రికార్డ్ ఉందంటూ బెంచ్ వ్యాఖ్యలు చేసింది.

పెగాసిస్, మీడియాతో మాట్లాడిన అంశాలపై ఏబీ వెంకటేశ్వర రావు స్పష్టంగా రిప్లై ఇచ్చినా ఎందుకు పట్టించు కోలేదని నిలదీసింది. పరిశీలించకుండా రెండవ సారి సస్పెండ్ చేయడం చట్ట విరుద్ధమని పేర్కొంది. అవే ఆరోపణలపై రెండవ సారి విచారణ ఏమిటంటూ ప్రశ్నించిన కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్.. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.. కాగా.. ఏబీ వెంకటేశ్వరరావు గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర నిఘా విభాగం అధిపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల సమయంలో ఆయనపై వైసీపీ ఫిర్యాదులు చేయడంతో ఈసీ ఆయనను పదవి నుంచి తప్పించింది.

ఇక వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక.. ఇజ్రాయెల్ నుంచి కొన్ని పరికరాలు కొనుగోలు చేసి, తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఏబీవీపై వైసీపీ ప్రభుత్వం ఆరోపణలు చేసి ఆయన్ను సస్పెండ్ చేసింది. ఆపై సుప్రీం కోర్టుకు ఆదేశాలతో ఏబీవీ విధుల్లో చేరారు. అయితే రెండో సారి కూడా ఆయనను సస్పెండ్ చేయడంతో దాన్ని సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌లో పిటిషన్ వేశారు.

గత వారం జరిగిన కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కేసు ఫైల్‌ని బెంచ్ పరిశీలించింది. అది పరిశీలించాక.. సాక్షులను ఏబీవీ బెదిరించినట్లుగా చూపించే మెటీరియల్ ఎక్కడుందని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. అలాగే ఏబీవీ తరపున సీనియర్ న్యాయవాది ఆదినారాయణ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం దాఖలు చేసిన వ్రాతపూర్వక వాదనల్లో వాస్తవిక తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. ఏబీవీపై విధించిన సస్పెన్షన్ చెల్లదని, ఇది ఇకపై కొనసాగదని నొక్కి చెప్పారు.

# ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాలలపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి..)

ఫర్ ఫుడ్ సేఫ్టీ (సిఎస్ఎఫ్)అథారిటీ విభాగం ఏప్రిల్ 5న నిర్వహించిన సాధారణ తనిఖీల్లో ఎండిహెచ్ గ్రూప్ తయారు చేసిన మద్రాస్ కర్రీ పౌడర్, సాంబార్ మసాలా పౌడర్, కర్రీ పౌడర్‌లో ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తించామని అధికారికంగా ప్రకటించింది.

దీంతో మసాల దినుసుల అమ్మకాల్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఎవరెస్ట్ గ్రూప్ తయారు చేసిన కూరల మసాలల్లో పురుగుమందుల్ని గుర్తించినట్లు తెలిపింది. ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా వాడొద్దని అక్కడి ప్రజలకు సింగపూర్ ఫుడ్ ఏజెన్సీ సూచించింది.

3
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 24, ఏప్రిల్ 2024

# ఇంటి వద్దకే ఫించన్ ఇవ్వాలి

- వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీల్లేదు
- సర్వే పల్లిలో దొరికిన 4500 మద్యం సీసాల ఘటనపై విచారణ జరిపి లిక్కర్ డాన్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయాలి.
- ఈసీకి వర్ల ఫిర్యాదు

**విజయవాడ,మహానాడు:**

వచ్చే నెల ఒకటవ తేదీనే ఇంటి వద్దకే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఫించన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఈసీని కోరారు. వెలగపూడిలోని సచివాలయంలో ఈసీ ముకేశ్ కుమార్ మీనాను కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... వాలంటీర్లను సంక్షేమ పధకాల అమలు బాధ్యత నుంచి తప్పించిందన్న వంకతో ఫించన్లు ఇంటివద్దకే అందించకుండా వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. ఫించన్లు సకాలనికి ఇవ్వకుండా వృద్దులను ఎండకు తిప్పి ఇబ్బందులకు గురి చేసి 31 మంది వృద్దుల్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. వచ్చే నెల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా 1 తీదీనే ఇంటి వద్దకే ఫించన్లు అందించేలా చర్యలు చేపట్టాలని ఈసీని కోరాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ అంశంపై ఛీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాస్తాం. ఇప్పటికే మా నాయకుడు చంద్రబాబు నాయుడు చీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాశారని వర్ల రామయ్య తెలిపారు.

వైసీపీకి చెందిన రామాల మన్విత్ కృష్ణారెడ్డి అనే వ్యక్తి టీడీపీ లోగో, చంద్రబాబు ఫోటోలు పెట్టుకుని టీడీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తే ఎస్సీలు, మైనా ర్టీల సంగతి చూస్తామంటూ టీడీపీపై ఆ వర్గాల్లో ద్వేషం పెంచేలా ప్రచారం చేస్తున్నాడు. ఇతనిపై గతంలో సీఐడీ అడిషనల్ డీజీపీకి ఫిర్యాదు చేసినా ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. ఇతినిని వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని కోరాం.

జగన్ దొంగదారిన, దొడ్డిదారిన అధికారం నిలబెట్టుకోవా



లన్న ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నేతలు వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామాలు చేయించి ప్రచారానికి, పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టాలని కుట్ర పన్నారు. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఎలక్షన్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీల్లేదు, వారు ఓటర్లను ప్రభావితం చేస్తారని ఆధారాలతో సహా ఈసీకి ఫిర్యాదు చేశాం. పోస్టల్ బ్యాలెట్‌పై ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరాం.

నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మంత్రి కాకాణి గోవర్ధర్ రెడ్డి స్నేహితుని చేపల చెరువు దగ్గర 4,500 మద్యం సీసాలు పోలీసులకు దొరికాయి. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి కాకాణిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరాం. వైసీపీ అధినేత జగన్ దగ్గర నుంచి ఆ పార్టీ నేతలంతా ఏదొక నేరాలు చేసి కేసుల్లో ఇరుక్కున్నారు. ఇలాంటి నేరస్తులు రాష్ట్ర ప్రజలకు అవసరమా?

వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఎన్డీయే కూటమిని గెలిపేంచేందుకు సిద్దంగా ఉన్నారు. దొడ్డిదారిన అధికారంలోకి రావాలన్న ముఖ్యమంత్రి జగన్ దింపుడు కళ్లెం ఆశలు కట్టిపెట్టి న్యాయబద్దంగా, ధర్మబద్దంగా ఎన్నికలు ఎదుర్కోవాలని వర్ల రామయ్య అన్నారు. ఈసీని కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, బీజేపీ నేత ఆర్డీ విల్సన్, జనసేన నేత శివశంకర్, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# చేనేతను ప్రోత్సహిస్తా..

- పద్మశాలీలకు అండగా ఉంటా
- మాటల మనిషిని కాదు.. చేతల మనిషిని
- పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**

పద్మశాలీల సంక్షేమం కోసం చేనేత రంగాన్ని ప్రోత్సహించి వారి ఆర్థిక అభ్యున్నతి కోసం కృషి చేస్తానని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. మంగళవారం పద్మశాలీ సంఘీయుల ఆత్మీయ సమావేశం భవానీపురం ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి సుజనా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పద్మశాలీలు క్రమశిక్షణ కలిగిన వారని సున్నిత మనస్కులని వారి సంక్షేమం కోసం పాటుపడతానని సుజనా హామీ ఇచ్చారు పద్మశాలీయులను వైసీపీ ఓటు బ్యాంకుగా వాడుకోవడం దురదృష్టకరమన్నారు. తాను మాటల మనిషిని కాదని చేతల్లో చేసి చూపుతానని, పేద పద్మశాలీల ఇళ్ల నిర్మాణం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యులను చేయడం, పద్మశాలీలకి నామినేటెడ్ పోస్టులను కల్పించడం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుపై కూటమి అధికారంలోకి రాగానే త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పద్మశాలీలకు తూతూమంత్రంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, కానీ వారి సంక్షేమానికి నిధులు మాత్రం కేటాయించలేదని సుజనా గుర్తు చేశారు. తనను గెలిపిస్తే పద్మశాలీలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షులు కేశనం శివ భావన్నారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో పద్మశాలీలకి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని చెప్పి వైసీపీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మాట తప్పారన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీలందరూ ఐక్యంగా ఉండి వైసీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపు ఇచ్చారు. నియోజకవర్గ పద్మశాలీలందరూ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు దివి మురళీకృష్ణ అవ్వారు శ్రీనివాసరావు గోలి భాస్కరరావు కాజా శేషగిరిరావు ముట్టే రామచంద్రరావు పద్మశాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మళ్లీ తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత

**న్యూఢిల్లీ, మహానాడు:**



ఢిల్లీ మద్యం కేసులో ఎంఎల్ సి కవిత జ్యుడీషియల్ కస్ట డీ పొడిగించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీ మరో 14 రోజుల పాటు పొడిగించారు. మే 7 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది.

ఇదే ఢిల్లీ మద్యం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ కూడా మే 7వరకు పొడిగించింది. ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ రెవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈడీ తరపున న్యాయవాది జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఈడీ తరుపు న్యాయవాది జోయబ్ పేర్కొన్నారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని ఇడి తరుపు న్యాయవాది వివరించారు. సెక్షన్ 19 అనుగుణంగానే కవిత అరెస్టు జరిగిందని వెల్లడించారు.

ఏప్రిల్ 11న కవితను సిబిఐ తీహార్ జైలు నుంచి అరెస్ట్ చేసింది. కోర్టు అనుమతితో మూడు రోజుల కస్టడీ తీసు కుని విచారించింది. ఆతర్వాత కోర్టులో ప్రవేశపెట్టగా.. తొమ్మిది రోజుల పాటు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.దీంతో ఆమెను మళ్లీ తీహార్ జైలుకు తరలించారు.

# మేం రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు

- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వస్తే మీ భూములు గల్లంతే
- కేంద్రం సహకారంతో పో లవరం పూర్తి చేస్తాం
- ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇస్తాం, పెండింగ్ బకాయిలన్నీ క్లియర్ చేస్తాం
- పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులు... మేం అధికారంలోకి రాగానే ధరలు నియంత్రిస్తాం
- గిరిజనుల కోసం ఐటీడీఏ ఏర్పాటు చేస్తాం
- వంశధార నిర్వాసితులను ఆదుకుంటాం
- యువత మూడు పార్టీల జెండాలు పట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి
- పాతపట్నం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**పాతపట్నం,మహానాడు:**

జగన్ ముద్దులకు మురిసిపోయి గత ఎన్నికల్లో మీరు భారీ మెజార్టీతో వైసీపీని గెలిపించారు. కానీ జగన్ తనకు ప్రజలిచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోకుండా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి చరిత్ర హీనుడుగా మిగిలిపోయాడు. జగన్ కి అహంకారం తలెక్కెంది, ప్రజా వేదిక కూల్చి విధ్వంస పాలనకు శ్రీకారం చుట్టారు. అమరావతిని నాశనం చేశాడు, పోలవరాన్ని ముంచేశాడు. వంశధారకు ఒక్క రూపాయి ఖర్చు చేయని దుర్మార్గుడు జగన్.

రాష్ట్రంలో జగన్ అండ్ కో దోపిడికి హద్దు లేకుండా పోయింది, ఇసుక, మద్యం, గ్రావెల్ సహజవనరులన్నీ దోపిడి చేశారు. 5 ఏళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మేంటి? ఆ భూములు జగన్ ఇచ్చాడా? లేక వాళ్ల నాన్న, తాత ఇచ్చారా? సర్వే రాళ్లపై కూడా సైకో తన బొమ్మలు వేసుకున్నాడు. చుక్కల భూములు కొట్టేశారు. పెద్ద సైకో తాడేపల్లిలో ఉంటే..చిన్న సైకో నియోజకవర్గానికొకడున్నాడు. వాళ్లు మీ భూములు కొట్టేస్తారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వస్తే మీ భూమి మీ పేరు మీద ఉండదు. మీ భూములు వేరే వాళ్ల పేరుపై రాయించుకుంటారు. మీ భూముల్ని కొట్టేస్తారు.

**జగన్ కి ఒక్క చాన్సే చివరి చాన్స్**

రాష్ట్రం కోసమే మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాం. సినిమాల్లోనే కాదు నిజ జీవితంలో కూడా రియల్ హీరో పవన్. కేంద్రంలో మళ్లీ రాబేయేది బీజేపీనే. యువతకు ఉద్యోగాల కోసం, మహిళ భద్రత కోసం రైతుల బాగు కోసమే మేం పొత్తు పెట్టుకున్నాం. ఇక్కడ పొలాలకు నీళ్లు కావాలి, మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలి. పాతపట్నం నియోజకవర్గం ఒరిస్సా బార్డర్ లో ఉంది. దేశంలో కూలీ పనులు చేసే వారిలో శ్రీకాకుళం జిల్లా వాసులే ఎక్కువ.

హైదరాబాద్, ఢిల్లీ, విజయవాడ ఇలా ప్రతి చోట శ్రీకాకుళం కాలనీ అని ఉంటుంది. వలస వెళ్లకుండా మీకు ఇక్కడే ఉపాధి కల్పించాలి. మీ పిల్లలు మట్టిలో మాణిక్యాలు ..ఇంజనీరింగ్, ఐఐటీ, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి వారికి విద్య నందిస్తే ప్రపంచానికి సేవ చేస్తారు. జగన్ విధ్వంసం మీరంతా చూశారు, 5 ఏళ్లలో రాష్ట్రం నష్టపోయింది, వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ నష్టపోయారు. అందుకే రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించా. గాడితప్పిన పాలనను గాడిలో పెట్టాలన్నదే నాలక్ష్యం. దానికి మీ సహకారం కావాలి. నాకు ముఖ్యమంత్రి పదవి కొత్త కాదు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి, అన్ని వర్గాలకు న్యాయం చేయాలి.

**రైతులను అన్ని విధాల ఆదుకుంటాం**

వైసీపీపాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయింది. రైతులు అప్పుల పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మేం అధికారంలోకి రాగానే గిట్టుబాటు ధరలు కల్పిస్తాం, పంట భీమా అమలు చేస్తాం, ప్రతి ఎకరాకు సాగునీరిస్తాం. ధాన్యం అమ్ముకునేందుకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. వ్యవసాయ




అనుబంధ, ఆధార రంగాలను అభివృద్ధి చేసి ఉపాధి కల్పిస్తాం. ఆక్వాకు ప్రోత్సహం అందిస్తాం. సబ్సిడికి యంత్రాలు, రుణాలు అందిస్తాం. అన్నదాత కింద ప్రతి ఏటా రైతుకు రూ. 20 వేలు అందిస్తాం. టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని ఆధునీకరిస్తాం. రైతులకు ఖర్చు తగ్గించి రైతును రాజును చేస్తాం.

**ధరలు నియంత్రిస్తాం**

ఎన్నికల ముందు కరెంట్ చార్జీలు తగ్గిస్తానని చెప్పిన జగన్ నేడు 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచారు. రూ. 200 ఉన్న కరెంట్ బిల్లు నేడు రూ. 1000 కి పెరిగింది. గతంలో నేను విద్యుత్ చార్జీలు పెంచలేదు, సోలార్ తో విద్యుత్ సంస్కరణలు తెస్తాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి రైతులకు ఆదాయం కల్పిస్తాం.

చెత్త పన్ను, ఇంటి పన్ను రద్దు చేస్తాం. పెట్రోల్, డిజీల్, నిత్యవసర ధరలు నియంత్రిస్తాం. మద్యపాన నిషేదం చేస్తానన్న జగన్ నిషేదం చేశాడా? నాడు రూ. 60 ఉన్న క్వాటర్ మద్యం నేడు రూ. 200 కి అమ్ముతున్నారు.

నాసికరం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. డబ్బుల కోసం కక్కుర్తిపడి మహిళల పుస్తెలు తెంపిన జగన్ ని మీరు క్షమిస్తారా? మన రక్తాన్ని తాగే నరరూప రాక్షసుడు జగన్. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే నాసిరకం మద్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యం కాపాడుతాం. నేడు పాతపట్నంలో కూడా గంజాయి దొరుకుతోంది. మన పిల్లలు గంజాయికి బానిసలై జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారు. మొన్న విశాఖలో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయి. గంజాయిపై జగన్ ఒక్కసారైనా సమీక్ష చేశారా? ఇలాంటి చేతకాని వ్యక్తి రాష్ట్రానికి అవసరమా? మేం అధికారంలోకి రాగానే గంజాయిని అరికడతాం.

**జాబు రావాలంటే బాబు రావాలి,**
**గంజాయి రావాలంటే జగన్ రావాలి**

ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్ అన్నాడు ఇచ్చాడా? డీఎస్సీ నిర్వహించారా? 5 ఏళ్లలో యువతకు ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? మేం అధికారంలోకి రాగానే వాలంటీర్లకు నెలకు రూ. 10 వేలిస్తాం. స్కిల్స్ పెంచి లక్షలు సంపాదించేలా చేస్తాం. నేను అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీపైనే పెడతా? ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి అందిస్తాం. ఇంటి నుంచి దేశంలోని కంపెనీలకు పనిచేసేలా వర్క్ ఫ్రమ్ హోం విధానం తీసుకొస్తాం. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. 20 రోజులు యువత సైకిలెక్కి టీడీపీ జనసేన బీజేపీ జెండాలు పట్టి ప్రజల్ని చైతన్యం చేయాలి. వచ్చే 5 ఏళ్లలో మీరు ఊహించని అభివృద్ధి చేస్తా.

**కేంద్రం సహకారంతో పోలవరం పూర్తి చేస్తాం**

సాగునీటి ప్రాజెక్టులు సైకో సర్వ నాశనం చేశాడు. మేం అధికారంలోకి రాగానే సాగు, త్రాగునీరు అందిస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరందిస్తాం. కేంద్ర సహకారంతో పోలవరం పూర్తి చేస్తాం. నేడు జగన్ ఉద్యోగులకు సకాలానికి జీతాలు ఇవ్వటం లేదు, పీఆర్సీ ఇచ్చాడా? డీఏ, టీఎలు ఇచ్చాడా? మేం ఉద్యోగులకు పెండింగ్ బకాయిలన్నీ క్లియర్ చేస్తాం. పెన్సనర్లకు ఒకటే తేధీనే ఫించన్ అందేలే చేస్తాం. పీఆర్సీని జగన్ రివర్స్ చేశాడు. పీఆర్సీని ముందుకు తీసుకెళ్తాం. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం.

**ఆడబిడ్డలకు అన్నగా అండగా ఉంటా**

ఆడబిడ్డలకు ఆస్తి హక్కు కల్పించింది టీడీపీ అయితే తండ్రి ఆస్తిలో చెల్లికి చిల్లిగవ్వని ఇవ్వని సైకో జగన్. అలాంటి వ్యక్తి మీకు అన్నగా ఉండటానికి పనికొస్తాడా? మేం అధికారంలోకి రాగానే తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా..ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15 వేలిస్తాం. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 1500 చొప్పున ఏడాదికి రూ. 18 వేలు, 5 ఏళ్లలో రూ. 90 వేలిస్తాం. ఆ రూ. 90 వేలను రూ. 9 లక్షలు చేసి చూపిస్తా. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలిస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

**జగన్ శవరాజకీయాలు ఆపి..వచ్చే నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే ఫించన్ ఇవ్వాలి**



రూ. 200 ఉన్న ఫించన్ ని రూ. 2 వేలు చేసింది నేనే. రేపు అధికారంలోకి రాగానే ఫించన్ ని 4 వేలకు పెంచి ఇంటి వద్దకే అందిస్తాం. పెంచిన ఫించన్ ఏప్రిల్ నెల నుంచే ఇస్తాం. జగన్ శవరాజకీయాలు ఆపి వచ్చే నెల 1వ తేదీనే ఇంటివద్దకే ఫించన్ ఇవ్వాలి.

నీకు చేతకాకపోతే రాజీనామా చెయ్ ఒక్కరోజులో ఇంటిదగ్గరకే నేను ఫించన్ అందిస్తా. రాష్ట్రంలో రోడ్లన్నీ బాగు చేస్తాం, అన్న క్యాంటీన్లు పునప్రారంభిస్తాం. రేషన్ తో పాటు పలు నిత్యవసర సరుకులు రేషన్ షాపుల్లో అందిస్తాం. ఇవన్నీ చేసే సత్తా నాకుంది. సంపద సృష్టించి దాన్ని పేదలకు పంచుతా. ధరలు పెరిగిపోయి మధ్య తరగతి కుటుంబాలు



చాలీ చాలని ఆదాయంతో ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకుంటాం.

**ఎమ్మెల్యేగా గోవిందరావును, ఎంపీగా రామ్మోహన్ నాయుడుని గెలిపించండి**

ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే సివిల్ కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు దండుకుంటున్నాడు. వసూళ్లకు కుటుంబంలో పోర్టు పోలియో ఇచ్చాడు. వంశధార నుంచి ఒడిసాకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. కాంపౌండ్ వాల్ కట్టాలన్నా ఎమ్మెల్యేకి కమీషన్లు కట్టాలి. రేపు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గోవిందరావును, ఎంపీగా రామ్మోహన్ నాయుడుని గెలిపించండి. పాతపట్నం చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేస్తాం. గిరిజనులకు ఐటీడీఏ మంజూరు చేస్తాం,

మహిళా డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర, వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేస్తామని చంద్రబాబు నాయుడు హామీనిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పాతపట్నం నియోకవర్గం ప్రజలంతా ఎమ్మెల్యేగా గోవిందరాజుని, ఎంపీగా రామ్మోహన్ నాయుడుని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు కోరారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024






# దేవాలయ పాలకవర్గాల్లో నాయీ బ్రాహ్మణులకు అవకాశం!

**మున్సిపల్ కాంప్లెక్సుల్లో షాపులు కేటాయిస్తాం**

**నాయీ బ్రాహ్మణులకు యువనేత నారా లోకేష్ భరోసా**

**అమరావతి, మహానాడు:**

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల పాలకవర్గాల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తామని యువనేత నారాలోకేష్ హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నాయి బ్రాహ్మణులతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మున్సిపల్ కాంప్లెక్స్ లలో నాయిబ్రాహ్మణులకు కొన్నిషాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటాం. దేవాలయాల్లో క్షురకులుగా నాయిబ్రాహ్మణులను మాత్రమే నియమించే విషయమై గత జిఓలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. బీసీలకు నాడు-నేడు పెద్దపీట వేసింది తెలుగుదేశం మాత్రమే.

నాయి బ్రాహ్మణులు అహర్నిశలు కష్టపడుతుంటారు. వారి కష్టాన్ని చూసి మంగళగిరి నియోజకవర్గంలోని నాయీ బ్రాహ్మణులకు 122 సెలూన్ షాపులకు కుర్చీలను అందించాం. మంగళగిరిలో సొంతనిధులతో 29 సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. పేదరికం లేని మంగళగిరే నా లక్ష్యం. తెలుగుదేశం పార్టీకి కులం, మతం, ప్రాంతీయ భేదం లేదు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1 ఉండాలన్నదే మా ఆశయం. జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీ డిక్లరేషన్ ప్రకటించాం. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం. ఆదరణ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి ఏడాదికి వెయ్యికోట్లుఖర్చుచేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా వృత్తిపనివారికి పనిముట్లు అందజేసి ఆదుకుంటాం. బీసీ కార్పోరేషన్లను బలోపేతం చేసి వారికి ఆర్థికచేయూత అందిస్తామని లోకేష్ తెలిపారు.

**యువనేత దృష్టికి నాయీబ్రాహ్మణుల సమస్యలు**

ఈ సందర్భంగా నాయీహ్మణులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. నాయిబ్రాహ్మణులకు దేవాలయాల్లోని కేశఖండన శాలల్లో ఉపాధి కల్పించాలి. దేవాలయ కమిటీల్లో నాయిబ్రాహ్మణులను సభ్యులుగా నియమించాలి. కార్పోరేట్ సెలూన్లు వచ్చి తమ ఉపాధిని దెబ్బతింటోంది. తక్కువ అద్దెతో మున్సిపల్ కాంప్లెక్స్‌లో షాపులు కేటాయిం




చాలి. అమరావతిలో నాయిబ్రాహ్మణుల ఆరాధ్యదైవం ధ్వనంతరి వైద్యనారాయణ స్వామి దేవాలయం నిర్మించాలి. మంగళగిరి, కాజాలో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలి.

బీసీ సంక్షేమ కమిటీలను పునరుద్ధరించాలి. బీసీ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందించాలి. దేవాలయాల్లోని కేశఖండన శాలల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సెలూన్ షాపులకు రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం సక్రమంగా అమలయ్యేలా చూడాలి. నాయీబ్రాహ్మణులకు సాధికార కమిటీల్లో స్థానం కల్పించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ.. దామాషా ప్రకారం కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం. వీవర్స్ శాల మాదిరిగా నాయీ బ్రాహ్మణులు కార్పోరేట్ పోటీని తట్టుకునే విధంగా అధునాతన శిక్షణకు తగిన చర్యలు తీసుకుంటాం. విదేశీ విద్య పథకాన్ని గతంలో మాదిరిగా అమలు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.





# సుజనా తనయుడు కార్తీక్‌కు స్థానికుల మొర

- **తాగునీటి సమస్యను పరిష్కరించాలి**
- **అన్ని సమస్యలకూ మా తండ్రి గెలుపుతోనే ? పరిష్కారం-కార్తీక్**
- **ఫ్రైజరు పేటలో తండ్రి కోసం తనయుడు కార్తీక్ ప్రచారం**

**విజయవాడ,మహానాడు:**

ఓవైపు తండ్రి, మరోవైపు తనయుడు, ఇంకోవైపు సోదరి... విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సుజనా కుటుంబం సుడిగాలి ప్రచారం చేస్తోంది. మంగళవారం సుజనా తనయుడు కార్తీక్ 49వ డివిజన్‌లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను కార్తీక్‌కు మొరపెట్టుకున్నారు.

ఫ్రైజరు పేట, వందనం వారి వీధి చర్చి వీధి, జేమ్స్ వీధి, పెద్దరాజు వీధి, ట్యాంక్ రోడ్డు,పరిసర ప్రాంతాలలో కార్తీక్ ప్రచారం చేశారు. ఫ్రైజ ర్ద్ పేట, కొండ ప్రాంతాల్లో తాగు నీటి సమస్య అధికంగా ఉందని అక్కడి ప్రజలు కార్తీక్ కు చెప్పుకున్నారు. తన తండ్రిని గెలిపిస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తారని, బీజేపీని గెలిపించండి అంటూ ప్రజలను కార్తీక్ కోరారు. ప్రచారంలో కార్తీక్ వెంట 49వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బడుగు వెంకన్న, కార్యదర్శి లంకా శ్రీను, నాయకులు కత్తి డేవిడ్, సరిపల్లి అశోక్, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసీఆర్ బస్సు యాత్రకు సర్వం సిద్ధం

- **మే నెల 10 వరకు 17 రోజుల పాటు బస్సు యాత్ర**
- **ఒకటి రెండు అసెంబ్లీ నియోజక వర్గాల్లో రోడ్ షో లు**
- **గులాబీ రథానికి ప్రత్యేక పూజలు**

**హైదరాబాద్:**

బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావు తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది.ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించ బోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. రేపట్నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది.మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగ సభతో ఈ యాత్ర ముగుస్తుంది.

లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు.దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజక వర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజక వర్గాల్లో రోడ్ షో లు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు.తమ నియోజక వర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజక వర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజక వర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

# రెండు హెలికాప్టర్లు ఢీ

- **మలేసియాలో ఘోర ప్రమాదం**

**మలేసియా:**

మలేసియాలో ఘోర ప్రమాదం సంభవించింది. నావికాదళానికి చెందిన రెండు హెలికాప్టర్లు గగనతలంలో ఢీకొనడం వల్ల 10 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. విన్యాసాలు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

మలేసియాలో ఏప్రిల్ 26న రాయల్ మలేసియన్ నేవీ దినోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా పెరక్‌లోని లుమత్ ప్రాంతంలో రిహార్సల్స్ నిర్వహించారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం శిక్షణ విన్యాసాల కోసం గాల్లోకి ఎగిరిన రెండు హెలికాప్టర్లు కొద్ది క్షణాలకే ప్రమాదవశాత్తూ ఢీకొని కుప్పకూలాయి. వీటిల్లో ఒకటి విన్యాసాలు జరుగుతున్న ప్రాంతానికి పక్కనే ఉన్న స్థానిక స్టేడియంలో కూలిపోగా మరొకటి స్విమ్మింగ్‌పూల్‌లో పడిపోయింది.

ఈ ప్రమాదంలో రెండు హెలికాప్టర్లలో ఉన్న 10 మంది సిబ్బంది మరణించారు. వీరిలో ఇద్దరు లెఫ్టినెంట్ కమాండర్లు ఉన్నారు. హెలికాప్టర్లు కూలుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే ఈ ఘటనపై దర్యాప్తును ప్రారంభిస్తామని మలేసియా నౌకదళం పేర్కొంది.

AW139 మారిటైమ్ ఆపరేషన్ హెలికాప్టర్లో ఏడుగురు సిబ్బంది ఉన్నారు. దీనిని ఇటాలియన్ డిఫెన్స్ కాంట్రాక్టర్ లియోనార్డో అనుబంధ సంస్థ అగస్టా వెస్ట్ ల్యాండ్ తయారు చేసింది. మరోకటి యూరోపియన్ మల్టినేషన్ డిఫెన్స్ ఎయిర్ బస్ తయారు చేసిన ఫెన్నెక్ తేలికపాటి విమానంలో మరో ముగ్గురు సిబ్బంది ఉన్నారు. రెండు హెలికాప్టర్లో ఉన్న సిబ్బంది మొత్తం మరణించారు. సిబ్బందిని గుర్తించేందుకు వారి అవశేషాలను ఆస్పత్రికి తరలించాం' అని నౌకదళం తెలిపింది.

# మంగళగిరి ప్రజల జీవితాల్లో మార్పు తేవడానికే వచ్చా!

- **ఇళ్లులేని వారందరికీ పక్కా ఇళ్లు కట్టి తాళాలు అందిస్తా**
- **వంద రోజుల్లో గంజాయిని కూకటివేళ్లతో పెకలిస్తాం**
- **మంగళగిరి రచ్చబండసభల్లో యువనేత నారా లోకేష్**

**మంగళగిరి:**

2019లో ఎన్నికల్లో ఓటమి నాలో కసి పెంచింది, ఓడిపోయాక ఇక్కడి ప్రజల మనసు గెలిచేందుకు అహర్నిశలు కృషిచేశా, మంగళగిరి సొంతమని భావించి ప్రజల జీవితాల్లో మార్పుతేవడానికే వచ్చానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పార్కురోడ్డు, టిప్పర్లబజార్, నవులూరులో నిర్వహించిన రచ్చబండసభల్లో యువనేత పాల్గొన్నారు.

అధికారంలో లేకపోయినా మంగళగిరి ప్రజలకోసం సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాను. 25ఏళ్లపాటు మంగళగిరికి ప్రాతినిధ్యం వహించిన మురుగుడు హనుమంతరావు కుటుంబం గానీ, కరకట్ట కమలాసన్ గా



పేరొందిన ఆర్కే గానీ నేను చేసిన సేవా కార్యక్రమాల్లో పదోవంతైనా చేశారా? గత ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ లో పలు ఐటి కంపెనీలు తెచ్చాం. అధికారంలోకి వచ్చాక మంగళగిరికి పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఇక్కడే ఉద్యోగాలిస్తాం. ఓటమి తర్వాత మంగళగిరి నియోజకవర్గం ప్రతిగల్లిలో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నా. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో డ్రైనేజి సమస్య అధికంగా ఉంది, పన్నుల బాదుడు కోసమే కార్పొరేషన్‌గా మార్చారు.

మౌలిక సదుపాయాలు కల్పించలేదు. కృష్ణానది పక్కనే ఉన్నా స్థానికులకు తాగునీరు లేదు. పదేళ్లు ఎమ్మెల్యేగా పని చేసిన ఆర్కే ఒక్కరికి కూడా ఇంటిపట్టా ఇవ్వలేదు. మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక ఆర్కే మాదిరి కన్పించకుండా పారిపోను. భూగర్భ డ్రైనేజితో మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. కృష్ణాజలాలను శుద్ధిచేసి పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తా. ఇళ్లులేని పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టించి తాళాలు అందిస్తా. అయిదేళ్లలో మంగళగిరి




సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత నాది. ముఖ్యమంత్రి ఇంటికి సమీపంలోనే గంజాయి విచ్చలవిడిగా లభించడం సిగ్గుచేటు. అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో గంజాయిని కూకటివేళ్లతో పెకలిస్తామని లోకేష్ చెప్పారు.

**ముస్లిం సోదరులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం**

ముస్లిం మైనారిటీల విషయంలో వైసిపినేతలు ఇంటింటికీ వెళ్లి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి 2019లో జగన్ అధికారంలోకి వచ్చాకే మైనారిటీలపై దాడులు పెరిగాయి. నంద్యాలలో అబ్దుల్ సలామ్ కుటుంబం, పలమనేరులో మిస్బా వైసిపినేతల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. నర్సరావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నడిరోడ్డుపై నరికిచంపారు. రాష్ట్రప్రయోజనాల కోసం పొత్తుపెట్టుకున్నాం. మైనారిటీలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే బాధ్యత నాది.

జగన్ అధికారంలోకి పన్నుల బాదుడే ప్రజల నడ్డివిరుస్తున్నారు. 9 సార్లు కరెంటు ఛార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్ను, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేశారు. మద్య నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతానన్న వైసిపినేతలను ప్రజలు నిలదీయండి. జగన్‌కు శవరాజకీయాలు చేయడం అలవాటుగా మారింది. 2014లో తండ్రి శవం, 2019లో బాబాయి శవంతో వచ్చారు. కావాలని పెన్షన్ ఇవ్వకుండా జాప్యంచేసి 32మంది వృద్ధులను పొట్టనబెట్టుకున్నారు.

టిడిపి అధికారంలోకి వచ్చా 3వేల పెన్షన్ 4వేలకు పెంచుతాం. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి వారి ద్వారా



ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలుచేస్తాం. 3132 కి.మీ.లు పాదయాత్రచేసి తాను గుర్తించిన సమస్యలు తెలిపాక బాబు సూపర్-6 హామీలను ప్రకటించాం. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పథకాలను అమలుచేసి జగన్ పాలనలో దెబ్బతిన్న ప్రజలకు అండగా నిలబడతాం.

**పెద్దకొడుకులా సేవచేస్తారు... లోకేష్‌ను ఆశీర్వదించండి**

మంగళగిరిలో గత ఎన్నికల్లో ఓడిపోయినా సొంతడబ్బుతో సేవలందిస్తున్న యువనేత లోకేష్‌ను గెలిపిస్తే ఇంటికి పెద్ద కొడుకులా సేవలందిస్తారు, ఆశీర్వదించాలని జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు విజ్ఞప్తిచేశారు. పేదలను ఉన్నత స్థానంలో చూడాలని చంద్రబాబు ఆలోచిస్తారు. చంద్రబాబుకు తోడుగా రాష్ట్ర భవిష్యత్తు కోసం పవనన్న పొత్తు పెట్టుకున్నారు.ఎన్నికలవరకే రాజకీయాలు ఉండాలి. జగన్ అయిదేళ్లు రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపునకే సమయాన్ని వృధా చేశారు. మరోమారు జగన్ ఉచ్చులో పడకుండా ఈ ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థిగా బరిలో నిలచిన లోకేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. మంగళగిరిలో పైప్ లైన్ కోసం గోతులు తవ్వి వదిలేశారు. స్థానిక సమస్యలు తెలుసుకునేందుకే రచ్చబండ నిర్వహిస్తున్నారు. లోకేష్ ఉక్కు సంకల్పంతో మంగళగిరిని అభివృద్ధి చేస్తారన్న నమ్మకం ఉంది. ప్రజలంతా ఈ ఎన్నికల్లో ఆయనను ఆశీర్వదించాలని కోరారు.

**యువనేత దృష్టికి పార్కురోడ్డు, తిప్పర్లవీధి సమస్యలు**

మంగళగిరి పార్కు రోడ్డులో నిర్వహించిన రచ్చబండ సభల్లో 30,31,32 వార్డుల ప్రజలు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. పాతికేళ్లుగా పార్కు రోడ్డులో నివసిస్తున్నాం, సొంతఇళ్లు లేవు. అద్దెఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నాం. ఎవరైనా కుటుంబసభ్యులు చనిపోతే ఇళ్లలోకి రానీయడం లేదు. సత్రాలు నిర్మించి ఇబ్బందులు తొలగించాలి. కాల్వల్లో పూడిక తీయడం లేదు. పార్కురోడ్డులో గంజాయి బ్యాచ్ లు చెలరేగిపోతున్నాయి, పిల్లలను ఒంటరిగా బయటకు పంపాలంటే భయమేస్తోంది. రాజధానిలో చిన్న, సన్నకారు రైతులకు గతంలో ప్రకటించిన 4,5,6 ప్యాకేజిలను సవరించాలి, షాపులు కేటాయించాలి.

ఫీజు రీఎంబర్స్ మెంట్ చేయకపోవడంతో హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. అయిదేళ్లుగా డిఎస్సీ ప్రకటించలేదు. 31వవార్డులో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ఐటి కంపెనీలు తెచ్చి ఉద్యోగాలు కల్పించాలి. సెంటు స్థలంలో నిర్మించిన ఇంటికి 40వేల ఇంటిపన్ను వేసి, అది చెల్లిస్తేనే మున్సిపల్ ట్యాప్ కనెక్షన్ ఇస్తామంటున్నారు. తిప్పర్లబజార్ వాసులు తమ సమస్యలను తెలియజేస్తూ... అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదు. వాటర్ పైప్ లైన్లలో నీరు అర్థరాత్రి సమయాల్లో వేళాపాళా లేకుండా ఇస్తున్నారు. డిఎస్సీ ప్రకటించి ఉద్యోగాలు భర్తీచేయాలి.

పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగాలివ్వాలి. రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టాలి. పెళ్లికానుక, డ్వాక్రా రుణ మాఫీ అందలేదన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ... రాజధాని రైతులకు ప్యాకేజి సవరించే అంశాన్ని పరిశీలిస్తాం. అధికారంలోకి వచ్చాక డిఎస్సీ ప్రకటించి టీచర్ పోస్టులు భర్తీచేస్తాం. పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ ను తిరిగి ప్రవేశ పెడతాం. సత్రాలు నిర్మించే అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజి తర్వాత రోడ్ల నిర్మాణం చేపడతామని లోకేష్ చెప్పారు. ఎంపి అభ్యర్థి చంద్రశేఖర్, నేను డబుల్ ఇంజన్‌లా పనిచేసి మంగళగిరి రూపురేఖలు మారుస్తాం. అత్యధిక మెజారిటీతో తమను చట్టసభలకు పంపాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024

# ఉచిత పథకాలకు వ్యతిరేకం



- విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వండి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఢిల్లీ,మహానాడు:

ప్రభుత్వ ఉచిత పథకాలు, పార్టీ ఫిరాయింపులకు తాను వ్యతిరేకమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రకటించారు. కొన్ని పార్టీలు ఇష్టారాజ్యంగా హామీలు ఇస్తున్నాయని, ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వండి తప్పులేదు.. కానీ ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసే ఉచితాలు కరెక్ట్ కాదని.. ఇచ్చిన ఉచిత హామీలు అమలు చేయడం కోసం , మళ్లీ అప్పులు చేయడం సరికాదని హితవు పలికారు.

ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరొక పార్టీలోకి వెళ్లడం ఇటీవల రాజకీయ నాయకులకు ట్రెండ్‌గా మారిందన్నారు.. పార్టీ మారాలనుకునే నేతలు, వాళ్ల పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరవచ్చన్నారు. పదవికి రాజీనామాకు చేయకుండా పార్టీ ఫిరాయించి నేతలపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలి కారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. అసభ్యంగా మాట్లాడేవారిని, అవినీతిపరులను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న వంతెన

పెద్దపల్లి, మహానాడు:

పెద్దపల్లి జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన కుప్ప కూలింది.. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి భూపాలపల్లి జిల్లా గర్మిల్ల పల్లి మధ్య నిర్మిస్తున్న వంతెన ఈదురు గాలులు రావడంతో ఒక్కసారిగా గిర్డర్లు కూలి పోయి ఈ ప్రమాదం సంభవించింది.. రాత్రి సమయంలో ఈ సంఘటన జరగటం వల్ల జన సంచారం లేక పోవటంతో ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.



## లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా బర్రెలక్క

నాగర్ కర్నూల్, మహానాడు:



నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి శిరీష అలియాస్ బర్రెలక్క స్వతం త్ర ఎంపీ అభ్యర్థిగాఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్ ఉదయ్ కుమార్‌కు ఈరోజు ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు. శిరీష గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక ల్లో కొల్లాపూర్ నియోజకవ ర్గం నుంచి పోటీ చేసి ఓడిపో యిన విషయం తెలిసిందే.

# వినుకొండకు ఒక్క రూపాయి తెచ్చావా?

- బొల్లా...నిన్ను చూసి ప్రజలు ఛీకొడుతున్నారు
- ఐదేళ్లు దందాలతో బొజ్జ నింపుకున్నావ్
- టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు ఫైర్
- వైసీపీ నుంచి పెద్దఎత్తున చేరికలు

వినుకొండ, మహానాడు:

వినుకొండ వంద పడకల ఆస్పత్రి, గురుకుల పాఠశాలకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేని నీకు ఎందుకు ఓటేయాలని, నీ అవినీతితో విసిగి వేసారి ఛీకొడుతున్నారని వినుకొండ కూటమి అభ్యర్థి జి.వి.ఆంజనేయులు మండిపడ్డారు. నిధులు తేవడంలో ఎమ్మెల్యే బొల్లా పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. మంగళవారం వినుకొండ నియోజక వర్గంలో అధికార వైకాపా నుం చి పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగాయి. వినుకొండ మండలం పెదకం చర్ల గ్రామం నుంచి 40 కుటుంబాలు, జాలలపాలెం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు పార్టీలో చేరారు. వినుకొండ 22, 23వ వార్డులకు చెందిన 30 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జి.వి.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన సమక్షంలో వారంతా తెలుగు దేశంలో



చేరారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే బొల్లా ఒక్క ముస్లింకు కూడా రాయితీ రుణాలు ఇవ్వలేదన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా బొల్లా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద పడకల ఆస్పత్రి, గురుకుల పాఠశాలకు నిధులు తేకుండా దోపిడీకే పరిమితమయ్యారని విమర్శించారు. ముస్లింలకు టీడీపీ హయాంలో అమలు చేసిన పథకాలు రద్దు చేశారని అందుకే వారంతా దుమ్మెత్తిపోస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక, భూబకాసురుడికి ఓటేస్తారా?


- బాపట్ల ప్రజలు ఆలోచించండి
- నల్లమడ వాగు ఆధునికీరణను గాలికొదిలిన జగన్
- ఐదేళ్లు కోటలు కట్టుకుని బతికాడు
- మతోన్మాది మోదీ ఎన్ని మంగళసూత్రాలు తెంపారు?
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి వ్యాఖ్యలు
- బాపట్లలో బహిరంగ సభ

బాపట్ల, మహానాడు:

పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బాపట్ల బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ అభ్యర్థిపై మండిపడ్డారు. బాపట్ల ఎమ్మెల్యే పనికి వచ్చాడా? ప్రజల అవసరాలు తీర్చారా? మొత్తం ఇసుక మాఫియా అంట కదా.. టీడీపీ వాళ్లు కిటికీలు మాత్రమే దోచారు.. వైసీపీ మొత్తం గడపలే దోచేశారు.. భూ బకాసురుడు అంట కదా..తక్కువకు భూములు గుంజుకుని సర్కార్ దగ్గర ఎక్కువ ధర దోచాడు అంట కదా.. ఇలాంటి దొంగకు మళ్లీ దోచుకుతినమని సీట్ ఇచ్చాడా? ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఇదే బాపట్లలో నల్లమడ వాగు ప్రతి ఏటా ఉప్పొంగుతుంది. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరగుతుంది. ఆధునీకరణ చేయాలని వైఎస్ఆర్ అనుకున్నారు. ఈ కాలువను పట్టించుకోని జగన్ వైఎస్ఆర్ వారసుడు కాదు. ఐదేళ్లు గాడిదలు కాసి ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదని మండిపడ్డారు. ఐదేళ్లు కోటలు కట్టుకుని బతికాడని విమర్శించారు.

### ప్రధాని మాట్లాడాల్సిన మాటలేనా?

కాంగ్రెస్‌పై మోదీ విషం చిమ్ముతున్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే మంగళసూత్రాలు తెంచుతామట. మతాల మధ్య మళ్లీ చిచ్చు పెడుతున్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా ద్వేషం పెంచుతారా? గోద్రా అల్లర్లు సృష్టించి ఎన్ని మంగళ సూత్రాలు తెంచలేదు? మణిపూర్ ఘటనతో ఎన్ని మంగళ సూత్రాలు తెంచారు? రాహుల్ గాంధీ ప్రేమను నింపే మాటలు మాట్లాడుతున్నారు. మోదీ మాత్రం మతాలను విడదీసి మాట్లాడుతున్నారు. ప్రధానికి దమ్ముంటే చేసిన అభివృద్ధి చెప్పుకోవాలి. ముస్లింలను కించపరిచే విధంగా మీరు మాట్లాడుతున్నారు. మీకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. మతతత్వ పార్టీతో బాబు, జగన్ కొంగుపట్టుకుని తిరుగుతున్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు గాలికొదిలి ఆ పార్టీకి తొత్తులుగా మారారని విమర్శించారు.



## నేడు అన్ని పాలిటెక్నిక్‌లలో

# పాలిసెట్ గ్రాండ్ టెస్టు నిర్వహణ

- పాలిసెట్ ప్రవేశ పరీక్షపై అవగాహన కల్పించేలా గ్రాండ్ టెస్టు
- సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి



విజయవాడ,మహానాడు:

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశం కోసం నిర్వహించే "పాలిసెట్ - 2024" సన్నాహక, సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా పాలిసెట్ గ్రాండ్ టెస్టును ఏప్రిల్ 24వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు సాంకేతికి విద్యా శాఖ కమీషనర్, సాంకేతిక విద్య , శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు.

తొలుత ఈ పరీక్షను గురువారం నిర్వహించాలని భావించినా, ఎఫిఆర్ జెసి ప్రవేశ పరీక్ష నేపధ్యంలో విద్యార్థుల నుండి వచ్చిన వినతుల మేరకు ఒకరోజు ముందుగా నిర్వహిస్తున్నామన్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష కోసం సాంకేతిక విద్యా శాఖ ఏప్రిల్ 1వ తేదీ నుండి అందించిన ఉచిత శిక్షణకు ముగింపుగా, ప్రవేశ పరీక్షపై పూర్తి అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లలో 7273, ప్రభుత్వ 12513 మంది విద్యార్థులు శిక్షణ పొందారన్నారు. వీరందరికీ అయా కేంద్రాలలోనే ఈ పరీక్ష నిర్వహిస్తారన్నారు.

పాలిసెట్ గ్రాండ్ టెస్టుకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, పాలిటెక్నిక్ లో చేరాలనుకునే ఏ విద్యార్థి అయినా ఈ సదావకశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా సమీప పరీక్షా కేంద్రాల వద్దకు నేరుగా వెళ్లి పరీక్షకు హాజరు కావచ్చని నాగరాణి స్పష్టం చేసారు. ఏప్రిల్ 27న యధావిధిగా పాలిసెట్ 2024 నిర్వహిస్తామన్నారు. పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తు, పిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉత్తమమైన మార్గం "పాలిటెక్నిక్ విద్య" మాత్రమేనని సాంకేతికి విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు.

పాలిటెక్నిక్ విద్య పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశములను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పందములు చేసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లేబరేటరీలను ఆధునీక రించి, వసతి కల్పనను సైతం మెరుగుపరచామని నాగరాణి వివరించారు.

ఎన్‌బిఎ గుర్తింపు పొందిన 36 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ఈ విద్యా సంవత్సరము నుండి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యనందిచుటకు సాంకేతిక విద్యా శాఖ సంసిద్ధంగా ఉందన్నారు.

# విజయవాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ



- ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ

విజయవాడ:


తాను విజయవాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ తెలిపారు. విజయవాడ తూర్పు అసెంబ్లీ అభ్యర్థిగా ఆమె పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది.. ఈ నేపథ్యంలో పద్మశ్రీ స్పందిస్తూ తాను లోక్‌సభ బరిలో ఉంటానని.. అసెంబ్లీ స్థానానికి పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అధిష్ఠానానికి తెలిపినట్లు చెప్పారు..

## నాడైనా, నేడైనా బొటనవేలు

# తెగనరుక్కుంది దళిత గిరిజనులే

- జగన్ మళ్లీ శ్రీలక్ష్మి బొటన వేలు అతికించగలరా?
- దళతుల చేతనే జగన్ గంజాయి అమ్మిస్తున్నారు
- మళ్లీ వేధింపులకు గురి కావడానికి మిమ్మల్ని ముఖ్యమంత్రిని చేయాలా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

విజయవాడ,మహానాడు:



నాడైనా, నేడైనా బొటనవేలు తెగనరుక్కుంది దళిత గిరిజనులే అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడిన మాటలు ...

జగన్ అధికార పీఠాన్ని అధిష్టించినప్పటి నుంచి అంతా అరాచకమే. రాష్ట్రంలో అనేక నీతిమాలిన చర్యలు జరుగుతున్నాయి. అనేక అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. అనేకమంది అమాయక బిడ్డలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైస్కూల్ విద్యార్థులు అనేక మంది గంజాయి బారిన పడుతున్నారు. 15 సంవత్సరాల పిల్లలు గంజాయి, సారాయి తాగడానికి అలవాటుపడుతున్నారు. వారిలో ముఖ్యంగా దళిత బిడ్డలే అధికం.

జగన్ దళతుల చేతనే గంజాయి అమ్మిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయి. పోలీసులు ఈ అరాచకాలను అదుపు చేయాలనుకుంటే చేయొచ్చు. జగన్మోహన్ రెడ్డి వారిని చేయనివ్వడంలేదు. ఒక దళిత వర్గానికి చెందిన మహిళ ఎందుకు వేలు కోసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది?. నా దళత బిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తున్నాను. న్యాయం జరగలేదని ఢిల్లీ వెళ్లి శ్రీలక్ష్మి గగ్గోలు పెట్టాల్సి వచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో దళిత బిడ్డలు అన్యాయమైపోతున్నారు. గంజాయి, సారాయి తాగి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. క్రిమినల్స్‌గా మారుతున్నారు.

న్యాయం జరగకపోవడంతో దళితురాలు శ్రీలక్ష్మి ఢిల్లీ వెళ్లి బొటన వేలు నరుక్కున్నదంటే ఈ ప్రభుత్వం సిగ్గుపడాలి. ఏ మొహం పెట్టుకొని ఓట్లడుగుతారు? మళ్లీ వేధింపులకు గురి కావడానికి మిమ్మల్ని ముఖ్యమంత్రిని చేయాలా? ఏకలవ్యుడి బొటన వేలు తెగ్గొట్టారు, నేడు బొటన వేలు నరుక్కున్న శ్రీలక్ష్మి కూడా దళితురాలే. ఇటువంటి పరిస్థితులు దళితులకే ఎందుకు వస్తాయి? దళిత సామాజిక వర్గాన్ని, పేదరికాన్ని ఒక అలుసుగా తీసుకుంటున్నారు. గుంటూరు స్వర్ణభారతి నగర్ బాగుంది, ప్రశాంతంగా ఉందని గుండెలపై చేయి వేసుకొని చెప్పగలరా? స్వర్ణభారతి నగర్‌తో పాటు రాష్ట్రంలో గంజాయి, లిక్కర్ యదేచ్ఛగా దొరుకుతోంది.

ఆడపిల్లల్ని ఇష్టమొచ్చినట్లు అల్లరి పట్టిస్తున్నారు. దళిత అమ్మాయిలు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారు. దళితులు తమ ఆడబిడ్డలను బయటికి పంపాలంటే భయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితులున్నాయని పోలీసులకు ఫిర్యాదు చేసినా, గగ్గోలు పెట్టినా ఫలితంలేదు. స్థానిక వైసీపీ నాయకురాలు పిల్లి మేరీ ఎంతటి ఘనాపాటో ఈ సంఘటనలను బట్టి అర్థమౌతోంది. పిల్లి మేరీ గుంటూరు స్వర్ణభారతి నగర్‌ని శాసిస్తోంది. ఈమె అసాంఘిక శక్తులకు నీడనిస్తున్నట్లు తెలిసింది. ఆమె కనుసన్నల్లో వ్యవస్థలు నడుస్తున్నాయంటే ఎంత సిగ్గుచేటు, ఎంత దుర్మార్గం?

శాంతిభద్రతలను కాపాడటానికి, సమాజాన్ని ఉద్ధరించటానికి ఉన్నారా? లేక అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఉన్నారా? సారా మత్తులో ముంచటానికి, గంజాయి తాగించడానికి కాదు జగన్ రెడ్డికి అధికారమిచ్చింది. దళిత బిడ్డలకు స్వచ్ఛగా తిరిగే హక్కు లేదా? మనం ఆధునిక సమాజంలో ఉన్నామా? ఆటవిక సమాజంలో ఉన్నామా? ఆటవిక సమాజానికి మారుపేరు జగన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలన. కాదంటారా? ఈ విషయంపై చర్చకు రాగలరా? కోపూరి శ్రీలక్ష్మి ఢిల్లీ పుర వీధుల్లో బొటన వేలు నరుక్కుంది జగన్ పరిపాలన ఎలా సాగుతోందో కళ్లు తెరిపించడానికే వేలు నరుక్కున్నానంటోంది.

జగన్ మళ్లీ శ్రీలక్ష్మి బొటన వేలు అతికించగలరా? రాష్ట్రంలో ఐదేళ్లు ప్రజాస్వామ్య పాలన నడవలేదు, ఆటవిక పాలన నడుస్తోంది. రాక్షస పాలన నడుస్తోంది. రాజ్యాంగబద్ధమైన పాలన అందించాల్సిన జగన్మోహన్ రెడ్డి రాజారెడ్డి పాలన అందిస్తున్నారు. నిబద్ధత కలిగిన పోలీసులు రాష్ట్రంలో అనేకమంది వున్నారు. వీరు బాధపడుతున్నారు. కూడా ఏమి ఈ పరిపాలన అని ఈసడించుకుంటున్నారు. కొద్ది మంది మాత్రం జగన్ మోచేతి నీరు తాగుతున్నారు. ఆటవిక సామ్రాజ్యం.. నేను రాజకీయం కోసం ఆమెను సంప్రదించలేదు, సాటి కులస్థురాలిగా సంప్రదించాను. తెలుగుదేశం పార్టీకి లబ్ధి చేకూర్చాలని సంప్రదించలేదు. సజాజం కళ్లు తెరవాలి. ప్రశ్నించడం నా జన్మ హక్కు. అధైర్యపడొద్దు.

**కోపూరి లక్ష్మి :** మా నాన్న నామాల కృష్ణమూర్తి మంచి పేరు గలవారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వ్యక్తి. పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రభుత్వంతో ఎంతో పోరాడారు. అంటరానితనాన్ని నిర్మూలించడంలో ఎంతో కృషి చేశారు. ప్రశ్నించడం నా హక్కు కొడతారా కొట్టండి, దొంగ కేసులు పెడతారా పెట్టండి, ప్రశ్నించడం ఆపను. మానవ హక్కుల సంఘానికి చెప్పినా చర్యలు లేవు. ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇలా చేశాను. దుర్మార్గపు పాలన. నేను వేలు తెగ్గోసుకుని శరీరానికి కలిగిన బాధ కన్నా రాష్ట్రంలో మహిళలు పడుతున్న అవస్థల బాధ ఎక్కువ. ఎంతమంది అభాసుపాలౌతున్నారు. దెబ్బలు తింటున్నారు. అన్యాయమౌతున్నారు, దెబ్బలు తింటున్నారు. మానభంగానికి గురౌతున్నారు.

నా ప్రాంతంలో పత్తిపాడు, స్వర్ణభారతి నగర్‌లో ఆడపిల్లలకు చాలా అన్యాయం జరుగుతోంది. మైనర్ బాలికలకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంత కాదు. గంజాయి ఏరులై పారుతోంది. గంజాయి అమ్మే వారిని పట్టుకోకుండా, తాగేవాళ్లని పట్టుకుంటున్నారు. రౌడీలతో బెదిరిస్తున్నారు. దొంగ డి ఫారాలు బయటికి వస్తున్నాయి. ఈ విషయంపై దాదాపు 200 మంది మహిళలు ధర్నా చేస్తే భూ కబ్జాలు మహిళా లోకానికి కళ్లు తెరిపించాలనే నేను నా బొటన వేలును తెగ్గోసుకున్నాను. ఎన్ని సార్లు ఫైళ్లు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది.

హోంమంత్రి సుచరిత వద్దకు కూడా ఫైల్ తీసుకొని వెళ్లాను. చూస్తాలే పొమ్మని నా కళ్లముందే ఫైల్ విసిరి పరేయడం జరిగింది. స్థానిక అప్పిరెడ్డి సపోర్టు ఇచ్చారు. ఆడవారు ఎలా బతికేది, ఎవరికి చెప్పుకోవాలి? రాష్ట్రానికే కాదు, దేశానికి చూపాలని ఇలా చేశాను. నాకు అన్యాయం జరగకపోవడంతో ఢిల్లీ వెళ్లి అక్కడ మోడీ, ముర్ము, జస్టీస్ చంద్రచూడ్ లకు పిటిషన్ అందజేశాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు కళ్లు తెరవాలి. ఆడవారికి రక్షణ కల్పించాలి. నవరత్నాల చాటున చాలా మోసం జరుగుతోంది.మహిళలపై అరాచకాలు జరుగుతున్నాయి. మహిళలు ఎవరూ మోసపోవద్దు. అందరూ గట్టిగా నిలవాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024



## చిత్తు చిత్తుగా ఓటమి ఖాయమని జగన్‌కు అర్థమైంది

- అందుకే దళితులపై నరమేధం సృష్టిస్తున్నాడు
- సెంటిమెంట్ పండిరచి గతంలో ఓట్లేయించుకున్నాడు
- 16 వేల ఎకరాల అసైన్డ్ భూములు లాక్కున్నారు
- అరాచకాలపై ఎన్నికల కమిషన్ స్పందించాలి
- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు

**మంగళగిరి, మహానాడు:**

జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోబోతున్నాడనే సంగతి జగన్‌కు బాగా అర్థమైందని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. గత ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే ఉద్దేశంతో దళితులపై ప్రేమ ఉన్నట్లు వారిలో భ్రమలు కల్పించారు. ఆ భ్రమలో పడి దళితులు ఓట్లు వేయడంతో జగన్ గెలిచాడు. జరగబోయే ఎన్నికల్లో దళితులను భయభ్రాంతులకు గురిచేసి వారిపై దాడులు చేసి గెలవాలని ప్రయత్నిస్తున్నారు. 2019 ఎన్నికల్లో దళితులకు, తనకు రక్త సంబంధం ఉన్నట్లు నమ్మించాడు. దళిత పిల్లలకు తను మేనమామ అన్నాడు. జగన్ తల్లి, చెల్లెలి చేతిలో బైబిల్ ఉంచి వారిచేత ప్రార్థనలు చేయించి సెంటిమెంటల్‌గా వాడుకుని గెలిచాడు. తరువాత దళితులపై దేశంలో ఎక్కడా లేని విధంగా దాడులు చేయించి అవమానాలకు గురిచేసి దళితులపై నరమేథం సృష్టిం చాడు. ఇప్పుడు ఓటమి భయంతోనే దళితులపై దాడులకు వైసీపీ శ్రేణులను పురిగొల్పుతు న్నాడు. స్వాంతత్రానికి పూర్వం దళితులను అంటరానివారిగా చూసిన పద్ధతిని 2019 -24 మధ్య కాలంలో దళితులు భరించాల్సివచ్చింది. దళితులపై మల, మూత్ర విసర్జన, అంటరానితనం వంటి దుర్మార్గపు, అవమాన కరపు క్రియలన్నీ జగన్ పాలనలోనే జరిగాయి. శిరోముం డనం చేసి 27 సంవత్సరాల తరువాత శిక్షకు గురికాబడిన తోటా త్రిమూర్తులును, దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును అందలమెక్కిస్తూ వారిని కాపాడుతున్న జగన్ దళితుల వ్యతిరేకి అని వారికి అర్థమైందన్నారు.

**ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి**

రాష్ట్రంలో జగన్ దాడులను ప్రోత్సహిస్తున్నాడు. నిన్న సత్తెనపల్లిలో మేరి బాబు ఘటన, ఢిల్లీలో శ్రీలక్ష్మి బొటన వేలు నరుక్కుని నిరసన వ్యక్తం చేసిన ఘటనలు చూస్తుంటే దళితులపై



జగన్ అరాచకాలు ఎలా కొనసాగుతున్నాయో అర్థమవుతోం దన్నారు. ఎన్నికల కోడ్‌లోనూ దళితుల మీద దాడులు, హత్యలు ఆగడం లేదని, ఎలక్షన్ కమిషన్ ఈ విషయంలో చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై దళితులకు నమ్మకం కలిగేలా చేయాలని కోరారు. దళతులే కాదు బీసీలు, మైనార్టీలపై కూడా దాడుల పరంపర కొనసాగుతుందన్నారు. దళితులకు చెంది న 16 వేల ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్ లాక్కున్నారని ఆరోపించారు. జగన్ ఉత్తరాంధ్ర పర్యటన లో ఆయన సభకు జనాలే లేక సభ వెలవెలబోయింది. తన పత్రికల్లో మాత్రం జన సునామీ, జన సంద్రం అని వేసుకుంటున్నారు. బొత్స ఒకపక్క జన సముద్రమైతే మరో పక్క బంగాళాఖా తం సముద్రం కనబడుతోందని మాట్లాడుతున్నాడు. అది సముద్రం కాదు పిల్ల కాలువ అని వ్యాఖ్యానించారు. ప్రజలు చైతన్యవంతులై తిరగబడుతున్నారు...ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.





## మాతృభూమికి సేవ చేసే అవకాశం రావడం దైవ నిర్ణయం

- ఆశీర్వదించండి...పశ్చిమ రూపురేఖలు మారుస్తా
- సమస్యలు తెలుసు-అన్నిటినీ పరిష్కరిస్తా
- ప్రచారంలో సుజనాకు బ్రహ్మరథం పట్టిన ముస్లిం మైనారిటీలు
- బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**

ఎన్నికల్లో ఆశీర్వదించండి... పశ్చిమ నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తా అని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంసాలిపేట నుంచి మహాలక్ష్మి వీధి గంగానమ్మ గుడి నైజాం గేట్ అంబే ద్కర్ కాలనీలో 55వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ జావెద్ తో కలిసి సుజనా ప్రచారం చేశారు. వద్ర పోలమాంబ దేవి గంగానమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. కొండ ప్రాంత వీధులలో తిరుగుతూ స్థానికులను ఓట్లు అభ్యర్థించారు.

పశ్చిమ నియోజకవర్గం అనేక దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతంగా ఉందని, గత పాలకులు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. నియోజ వర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా రోడ్లు డ్రైనే జీల నిర్మాణం, కొండ ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలు, ప్రత్యేకమైన ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విద్యా వైద్యం అన్ని రకాల సదుపాయాలని కల్పిస్తానని అన్నారు. ? తాను నాన్ లోకల్ అంటూ వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను పట్టించుకోబోనని అన్నారు.

ఎన్టీఆర్ జిల్లా బిడ్డగా మాతృభూమికి పశ్చిమ నియోజక వర్గానికి సేవ చేయడం దైవ నిర్ణయంగా భావిస్తున్నానన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసినప్పుడే విజయవాడ అభివృద్ధికి సహ కారం అందించానని గుర్తు చేశారు. వించిపేట నైజాం గేట్ ప్రాంతాలలోని డ్రైన్ల అభివృద్ధి టీడీపీ-బీజేపీ హయాంలోనే జరిగిందన్నారు. జిల్లాలో పుట్టి పెరిగిన తనకి ఇక్కడ అవసరాలు అభివృద్ధిపై అంచనాలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేగా సేవ చేసుకునే అవకాశం ప్రజలు ఇస్తే నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రచారంలో సుజనాకి రెల్లి సంఘం జేఏసీ నాయకులు భూపతి నంద స్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వం పారిశు ద్ధ కార్మికుల ద్వాక్రా గ్రూపుల పొట్టలు కొట్టిందని రెల్లి కులస్తులకు రావలసిన ఉద్యోగాలకు బ్లాక్ మార్కెట్లో రేట్లు నిర్ణయించి అమ్ముకుంటున్నారని భూపతి విమర్శించారు. రెల్లి కులస్తుల సమస్యలను పరిష్కరిస్తామన్న సుజనా కే తమ మద్దతు అని భూపతి ప్రకటించారు.

**54వ డివిజన్లో ముస్లింల ఘన స్వాగతం**

54వ డివిజన్‌లో టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ సలీం తాయుద్దీన్‌తో కలిసి పంజా సెంటర్‌గాంధీ బొమ్మ ప్రాంతా లలో సుజనా చౌదరి ప్రచారం చేశారు. సుజనాకు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, షేక్ రషీద్, స్వాగతం పలికారు. ముస్లిం మైనారిటీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు సుజనాకు బ్రహ్మరథం పట్టారు.

కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండాలని ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని సుజనా చౌదరి స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థు లను భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు.



ప్రచారంలో సుజనాకు పంజా సెంటర్‌లో గౌర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దాడి అప్పారావు స్వాగతం పలికారు.

స్టూడెంట్ యూత్ వింగ్ నాయకులు దాడి మురళీకృష్ణ, స్థానిక యువకులు సుజనాకు మద్దతుగా నిలిచారు. సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్ టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి ఎకరాల గర్భామ్ మాంగనీస్ మైన్‌ను దోపిడీ చేస్తున్న బొత్స కుటుంబం

- వాటాలు, లెక్కలు తేల్చుకోవడానికేనా జగన్ రెడ్డి జిల్లాలో అడుగుపెట్టింది.
- 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డి లెక్క సెటిల్ చేయబోతున్నారు.
- ఐదేళ్లు పాటు ప్రతీ విజయనగరంలో సాగించిన అవినీతి లెక్కలు తన మాఫియా ముఠాతో ఫైనల్ చేసుకోవడానికే జగన్ రెడ్డి బస్సు యాత్ర చేస్తున్నాడు.
- ఉత్తరాంధ్ర వనరులన్నీ దోచుకుని ఏ ముఖం పెట్టుకుని ఉత్తరాంధ్రకు వచ్చావ్ జగన్ రెడ్డి?
- విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబం అవినీతి తిమింగలంలా తయారైంది.
- బొత్స సత్తిబాబు, చిన్నశీను, అప్పల నరసయ్య, అప్పల నాయుడు లు దోచిన లెక్కలు తేల్చి తన వాటా వసూలుకే జగన్ రెడ్డి విజయనగరం వచ్చాడు.
- వైజాగ్ స్టీల్‌కు క్యాప్టివ్ మైన్‌గా ఉన్న గర్భామ్ మాంగనీస్ మైన్‌ను సత్తిబాబు కుటుంబం కబ్జా చేసింది.
- 2022 అక్టోబర్‌లో గర్భామ్ మంగనీస్ మైన్ లీజును విశాఖ ఉక్కు పరిశ్రమకు ఎందుకు రెన్యువల్ చేయలేదు?
- పుంగనూరు పుడింగి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సత్తిబాబులు విశాఖ స్టీల్ కు మాంగనీస్ మైన్ లీజును పొడిగించకుండా తొక్కిపెట్టారు.
- మైన్ గడువు ముగియడంతో వైజాగ్ స్టీల్ బహిరంగ మార్కెట్‌లో మాంగనీస్ టన్ను రూ.14-15 వేలు పెట్టి కొనాల్సి వస్తోంది.
- విశాఖ స్టీల్ వారు మాంగనీస్ మైన్ లీజు రెన్యువల్ చేయాలని 12 లేఖలు రాసినా జగన్ రెడ్డి పట్టించుకోలేదు.
- వైజాగ్ స్టీల్ కు చంపావతి నదిపై ఉన్న సరిపల్లి సాండ్ రీచ్ లీజు గడువును సైతం జగన్ సర్కార్ పొడిగించలేదు.
- సరిపల్లి సాండ్ రీచ్ బొత్స బంధిపోటు ముఠా కబ్జాలో ఉంది.
- విశాఖ స్టీల్‌కు చెందాల్సిన మాంగనీస్, ఇసుకను బొత్స కుటుంబం దోచుకుని కోట్లు దండుకుంటోంది.
- విజయనగరం జిల్లాను దోచుకుని తాడేపల్లి ప్యాలెస్‌కు పెద్ద ఎత్తున కప్పం కడుతున్నందుకే బొత్స కుటుంబంలో అందరికీ సీట్లు దక్కాయి.
- విశాఖ స్టీల్ ప్లాంట్ మైన్‌లను కబ్జా చేసి విశాఖ ఎంపీగా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు.. ఝాన్సీ గారు?
- టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**మంగళగిరి,మహానాడు**

రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి లెక్క ప్రజలు సెటిల్ చేయబోతున్నారని, ఐదేళ్లు పాటు ప్రతీ జిల్లాలో జగన్ రెడ్డి సాగించిన అవినీతి లెక్కలు తన మాఫియా ముఠాతో ఫైనల్ చేసుకోవడానికే బస్సు యాత్ర చేపట్టాడని, ఉత్తరాంధ్ర వనరులన్నీ దోచుకుని ఏ ముఖం పెట్టుకుని ఉత్తరాంధ్రకు వచ్చావ్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు.

విజయనగరంలో జగన్ రెడ్డి చేస్తున్న బస్సు యాత్రపై మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పట్టాభి విలేఖరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఉత్తరాంధ్రకు ఏం చేశాడనే దానిపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. దోపిడీ, దౌర్జన్యాలు తప్ప ఉత్తరాంధ్రకు జగన్ చేసింది ఏముంది. వైకాపా ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి చాలా స్పష్టంగా అర్థమైంది. అందుకే చివరిసారిగా రాష్ట్రంలో ఒక రౌండ్ వేసి తన అవినీతి లెక్కలు సరిచేసుకోవడానికి బయలుదేరాడు.

ఐదేళ్లలో జగన్ రెడ్డి చేసింది చెప్పుకోవడానికి ఏమి లేదు. జగన్ రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డి సాండ్, లిక్కర్, మైన్, భూముల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు. నాటు సారా దగ్గర నుంచి ఎర్రచందనం వరకు జగన్ రెడ్డి చేయని కార్యక్రమం లేదు. ఇలా ప్రతీ జిల్లాలలో తన అవినీతిని విస్తరించి ఇష్టానుసారం దోచుకున్నాడు. ఐదేళ్లలో జగన్ రెడ్డి చేసిన భారీ అవినీతి లెక్కలు సెటిల్ చేసుకోవడానికే బస్సు యాత్ర పేరుతో ప్రతీ జిల్లాలో తిష్టవేస్తున్నాడు. అందులో భాగంగానే నేడు విజయనగరం జిల్లాలో ప్రవేశించాడు.

విజయనగరం జిల్లాలో బొత్స సత్తిబాబు అనే భారీ అవినీతి తిమింగలం ఉంది. బొత్స కుటుంబం మొత్తం తమ అవినీతితో ఫ్యామిలి ఫ్యాకేజీ మాదిరి విజయనగరం జిల్లాకు క్షవరం చేస్తున్నారు. విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబం దోచుకున్న అవినీతి లెక్కలు తేల్చాలంటే మిగిలిన జిల్లాలతో పోల్చితే ఎక్కువ సమయమే పడుతుంది. బొత్స సత్తిబాబు, జెడ్పీ చైర్మన్ చిన్నశీను, గజపతినగరంకు చెందిన అప్పల నరసయ్య, నెల్లిమర్లకు చెందిన అప్పల నాయుడు లు దోచిన లెక్కలు తేల్చి తన వాటా వసూలుకే జగన్ రెడ్డి విజయనగరం వచ్చాడు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డికి ఫైనల్ సెటిల్‌మెంట్ చేస్తుంటే..జగన్ రెడ్డి తన మాఫియా ముఠాతో అవినీతి లెక్కల ఫైనల్ సెటిల్‌మెంట్ చేసుకుంటున్నాడు.

విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబ దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది. విజయనగరం జిల్లా, మెరక ముడినం మండలంలోని దాదాపు వెయ్యి ఎకరాల గర్భామ్ మాంగనీస్ మైన్‌ను సత్తిబాబు కుటుంబం కబ్జా చేసింది. వైజాగ్ స్టీల్‌కు క్యాప్టివ్ మైన్ గా ఉన్న అతి విలువైన గర్భామ్ మాంగనీస్ మైన్ ను జగన్ రెడ్డి కనుసన్నల్లోనే సత్తిబాబు కుటుంబం కబ్జా చేసింది. విశాఖ ఉక్కు పరిశ్రమకు గర్భామ్ మంగనీస్ మైన్ లీజు 2022 అక్టోబర్ వరకు ఉంది. స్టీల్ ఉత్పత్తిలో మాంగనీస్ చాలా కీలకంగా పనిచేస్తుంది.

మాంగనీస్ లేనిదే స్టీల్ ఉత్పత్తి కాదు. అటువంటి ఎంతో విలువైన మాంగనీస్ మైన్ ను సత్తిబాబు కుటుంబం 2022 అక్టోబర్ నుంచి కబ్జా చేసి ఇష్టానురీతిలో దోచుకుంటోంది. ఈ మాంగనీస్ దోపిడీ లెక్కలు తేల్చడానికే జగన్ రెడ్డి విజయనగరం వెళ్లారు. 2022 అక్టోబర్ లో మాంగనీస్ మైన్ లీజు గడువు ముగుస్తోందని, రెన్యువల్ చేయండని వైజాగ్ స్టీల్ యాజమాన్యం 12 లేఖలు రాసిన జగన్ రెడ్డి పట్టించుకోలేదు. లీజు గడువు ముగియక ముందే 2022 లో ఏప్రిల్ 04న,



ఆగష్టు 09న, సెప్టెంబర్ 20న మూడు లేఖలు రాశారు.

2023 మార్చిలో, మే 10న, జూలై 10న, ఆగష్టు, సెప్టెంబర్, డిసెంబర్ లో, 2024 ఫిబ్రవరిలో సైతం..ఇలా 12 లేఖలు రాశారు. మాంగనీస్ మైన్ గడువు ముగియడంతో వైజాగ్ స్టీల్ బహిరంగ మార్కెట్‌లో మాంగనీస్ టన్ను రూ.14-15 వేలు పెట్టి కొనాల్సి వస్తోందని లేఖల్లో పేర్కొన్నారు. అయినా, పుంగనూరు పుడింగి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సత్తిబాబులు విశాఖ స్టీల్ కు మాంగనీస్ మైన్ లీజును పొడిగించకుండా తొక్కిపెట్టారు. దోచుకోవాలనే ఉద్దేశంతోనే జగన్ రెడ్డి దీనిపై స్పందించ లేదు. లీజు కాలపరిమితి ముగుస్తున్నా ఎందుకు రెన్యువల్ చేయలేదు? ఇది మీ దోపిడీ కోసం కాదా? మాంగనీస్ లో ఎంత మిగిలింది? ఎన్ని టన్నులు తవ్వారు, వైజాగ్ స్టీల్ ప్లాంటును మోసం చేసి దానికి సున్నం ఎలా కొట్టారు..అనే లెక్కలు తేల్చుకోవడానికే జగన్ రెడ్డి విజయనగరం వెళ్లారు.

**గతంలో ఎవ్వరూ, ఎన్నడూ ఇంత దుర్మార్గంగా వ్యవహరించ లేదు.**

స్టీల్ ఉత్పత్తిలో చాలా కీలకంగా ఉపయోగపడే సిలికా కోసం చంపావతి నదిపై ఉన్న సరిపల్లి సాండ్ రీచ్ ను కూడా వైజాగ్ స్టీల్ కు గత ప్రభుత్వాలు లీజు మంజూరు చేశాయి. ఈ శాండ్ రీచ్ గడువు సైతం ఏప్రిల్, 2023తో ముగుస్తోంది.. గడువు పునరుద్ధరించాలని వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అక్టోబర్ 2022 లోనే జగన్ సర్కార్ కు లేఖలు రాశారు.

ఇటీవల ఫిబ్రవరి 9 న రాసిన లేఖతో పాటు దాదాపు 4 లేఖలు రాసారు. అయినా జగన్ రెడ్డి ప్రభుత్వం రెన్యువల్ చేయకుండా సరిపల్లి శాండ్ రీచ్ లోని ఇసుకను దిగమింగుతున్నారు. విజయనగరం జిల్లాలోని శాండ్ రీచ్ లను కబ్జా చేయడమే కాకుండా వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేటాయించిన శాండ్ రీచ్ ను కూడా వీరి అవినీతితో దోచుకుంటున్నారు. సరిపల్లి శాండ్ రీచ్ అవినీతి లెక్కలు సెటిల్ చేయడానికే జగన్ రెడ్డి విజయనగరం వెళ్లారా?

జగన్ రెడ్డి, ఆయన ముఠా చేస్తున్న దోపిడీ గురించి రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. అసలే కష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు మాంగనీస్, ఇసుక లేకుండా చేస్తారా? వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను చంపేసి మీ బందిపోటు ముఠా సభ్యుడు సత్తిబాబుకు దోచిపెట్టడానికి ఇంత ఘోరానికి ఒడిగడుతారా? స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ బొలిశెట్టి రంగనాథ్ రాసిన లేఖలు చించి చెత్తబుట్టలో వేస్తారా? దీనికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. వైజాగ్ స్టీల్ ప్లాంట్ వారు రాసిన లేఖలపై జగన్ రెడ్డి స్పందించాలి. ఏదో ఒక రకంగా వైజాగ్ స్టీల్ ప్లాంటును చంపేసి స్టీల్ ప్లాంట్ భూములను కబ్జా చేయాలనేదే జగన్ రెడ్డి పథకం. ఉత్తరాంధ్రలో ఏ పరిశ్రమ ఉండరాదని అక్కడ నుంచి లులూ లాంటి అనేక పరిశ్రమలను తరిమేశారు.

రాష్ట్ర ప్రజలు, మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఆలోచించాలి. ఐదేళ్లలో జగన్ రెడ్డి ఉత్తరాంధ్రకు చేసింది ఏమీ లేదు. ఉత్తరాంధ్రలో బొత్స కుంటుంబం ఒక బంధిపోటు ముఠాలా తయారైంది. విశాఖపట్నం ఎంపీగా బొత్స కుటుంబం నుంచి పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ గారికి ఎందుకు ఓట్లేయాలి?. విశాఖ స్టీల్‌కు చెందాల్సిన మాంగనీస్, ఇసుక లను బొత్స కుటుంబం దోచుకుని కోట్లు దండుకున్నందుకు ఓట్లు వేయాలా?. విజయనగరం జిల్లాను దోచుకుని తాడేపల్లి ప్యాలెస్‌కు పెద్ద ఎత్తున కప్పం కడుతున్నందుకు వేయాలా?

ఉత్తరాంధ్రను ఇష్టానుసారం దోచుకుని జగన్ రెడ్డికి కప్పం చెల్లిస్తున్నందుకే బొత్స కుటుంబంలో అందరికీ సీట్లు దక్కాయి. సత్తిబాబు, ఆయన సతీమణి, తమ్ముడికి, మేనల్లుడికి..ఇలా ఫ్యామిలీ ఫ్యాకేజీ మాదిరి ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి టికెట్లు ఇచ్చాడు జగన్ రెడ్డి. బొత్స కుటుంబ సభ్యులకు ఓట్లేసి గెలిపిస్తే ఇప్పటి వరకు ప్రభుత్వ ఆస్తులను దోచిన బొత్స కుటుంబం రాబోయే రోజుల్లో ప్రైవేటు ఆస్తులను కూడా దోచేస్తారు. బొత్స కుటంబ సభ్యులను ఎన్నికల్లో గెలిపిస్తే విజయనగరం ప్రజల ఆస్తులను తాడేపల్లి ప్యాలెస్ దోపిడీదారుడి పేరు మీద బదలాయించేస్తారు.

కాబట్టి ప్రజలు ఈ వాస్తవాలను అర్థం చేసుకోవాలి. ఉత్తరాంధ్రలో వనరులన్నింటినీ జగన్ రెడ్డి ముఠా దోపిడీ చేసి, పెట్టుబడులను తరిమేసి గంజాయికి, డ్రగ్స్ కు ఒక అడ్డగా మార్చేశారు. తిరిగి ఉత్తరాంధ్ర బాగుపడాలన్నా, ఇక్కడికి పరిశ్రమలు రావాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలన్నా నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాలి.



# అమరావతి

కృష్ణా, గుంటూరు

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 24, ఏప్రిల్ 2024


## ఎన్నికల్లో అక్రమాలపై నిఘాకు శ్రీకారం

- రిటైర్డ్ అధికారులతో పరిశీలన
- మే 9 నుంచి క్షేత్రస్థాయిలో పర్యటనలు
- ఇళ్ల దగ్గర పెన్షన్లకు ఏర్పాట్లు చేయాలి
- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి
- నిమ్మగడ్డ రమేష్‌కుమార్

**గుంటూరు, మహానాడు:**

రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో అక్రమాలను నివారించడానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ నిష్ణాతుల్కెన, నిజాయితీగా కృషిచేసిన రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులతో ఎన్నిక ల నిఘా కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని సిటిజన్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. గుంటూరులోని జనచ్కైతన్య వేదిక హాలులో మంగళవా రం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు, శ్రీకారం కళాపరిషత్‌లు ఓటర్లను చ్కెతన్యం చేయడానికి రూపొందించిన లఘు చిత్రాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. లఘు చిత్రాలను రూపొందించిన కందిమళ్ల సాంబశివరావు, జాష్టి అనురాధ, జె.వి.మోహన్‌రావు, ఎస్.జయరావు, టి.సాంబశివ రావు, ఎం.కోటేశ్వరరావుల బృందాన్ని అభినందించి సత్కరిం చారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నిమ్మగడ్డ మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ తరఫున ఎన్నికల నిఘాలో భాగంగా పరిశీలకులు మే 9 నుంచి క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు.

### ఇంటి దగ్గరే పెన్షన్లకు చర్యలు తీసుకోవాలి

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కృషి ఫలితంగా వాలంటీర్లను ఎన్నికల విధుల నుంచి దూరం చేయగలిగామని రాజకీయ అబ్ధికోసం వాలంటీర్లను ఉపయోగించుకోవడాన్ని అడ్డుకట్ట వేయ గలిగామన్నారు. మే 1,2 తేదీలలో పెన్షన్‌దారులకు వారి ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగిన విధంగా వృద్ధులని ఇబ్బందిపాలు చేయ వద్దని హితవు పలికారు. గ్రామ-వార్డు సచివాలయ సిబ్బం దిని, పంచాయతీ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను ఉపయో గించుకుని వృద్ధుల ఇళ్ల వద్దనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### సందేశాత్మకంగా లఘుచిత్రాలు

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ లఘు చిత్రాలు సందేశాత్మకంగా




ఉన్నాయని, ఓటును అమ్ముకోవద్దని సూచించారు. విద్యా వంతులు తప్పకుండా ఓటింగ్‌లో పాల్గొని మంచి పరిపాలన, అభివృద్ధికి తోడ్పడే అభ్యర్థులను గెలిపించుకోవాలన్న సందే శాన్ని లఘు చిత్రాల ద్వారా తెలియజేయడం శుభపరిణా మన్నారు. ప్రభుత్వాలు సంపద సృష్టికి తోడ్పడుతూ సమాజాన్ని అభివృద్ధి వైపు పురోగమించేటట్లు పనిచేస్తూ సంక్షేమ పథకాల ను అమలు చేయాలన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 33 శాతం ఆంధ్రప్రదేశ్‌లో రుణాలు ఉండటం 14 లక్షల కోట్లకు అప్పు చేరి అప్పుల ఊబిలో ఉందని విమర్శించారు. 25 శాతం నిరుద్యోగం, అక్షరాస్యతలో మూడవ స్థానంలో ఉన్నామని, ఈ పరిస్థితిలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లే అభ్యర్థుల ను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కులం, మతం, డబ్బులు, మద్యం వంటి ప్రలోభాలకు లోను కావద్దని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, పారదర్శక ఎన్నికల పర్యవేక్షణ సమితి కన్వీనర్ పి.వి. మల్లిఖార్జునరావు, ప్రముఖ ఇంజనీర్ కుర్రి రామసుబ్బారావు, సూర్య ఇన్వెస్టిగేషన్ వ్యవస్థాపకు లు కాళహస్తి సత్యనారాయణ, తెలుగు భాషోద్యమ సమాఖ్య కన్వీనర్ వి.సింగారావు, ప్రముఖ రంగస్థలం నటుడు నాయుడు గోపి, ప్రముఖ న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు, ప్రముఖ దర్శకుడు చిట్టినేని శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు జగన్ చేసిన

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

- తిరువూరు టీడీపీ అభ్యర్థి కొలికలపూడి శ్రీనివాసరావు సవాల్
- అందరితో పాటు వారికీ సంక్షేమ పథకాలు ఇచ్చారు..
- ప్రత్యేకంగా వారి కోసం ఏమైనా అందించారా..
- ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఈబీసీలను దగా చేశారు
- సబ్‌ప్లాన్స్, రుణాలు, సబ్సిడీ పథకాలు రద్దు చేశారు
- ఆయన ఓ గంట కుర్చీలో ఉన్నా నష్టమే

**తిరువూరు, మహానాడు:**

బీసీలకు వైసీపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని తిరువూరు టీడీపీ అభ్యర్థి కొలికలపూడి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. అందరితో పాటు వారికీ సంక్షేమ పథకాలు ఇచ్చారు.. ప్రత్యేకంగా వారి కోసం ఏమైనా అందించారా అని ప్రశ్నించారు. తిరువూరులో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ పథకాలు 27, బీసీలకు అందించే 30 పథకాలు రద్దు చేశారు..జగన్ ప్రభుత్వంలో అధికంగా నష్టపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలేనని మండి పడ్డారు. 1975లో ఈ తరగతుల వారు వెనుక పడ్డారని చట్టం రూపొందించారు. గతంలో బడుగు బలహీన వర్గాల వారికి టీడీపీ ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేసింది. జగన్మోహన్‌రెడ్డి ఒక గంట అధికారంలో ఉన్నా ఆయా వర్గాలకు



నష్టమే... జగన్ పాలన వల్ల పేదరికం పెరిగింది, ఉద్యోగాలు లేవు, అభివృద్ధి లేదు, జీతాలు లేవు, కంపెనీలు రావు, రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. జగను బటన్ నొక్కితేనే ప్రజలు బతికే విధంగా తయారు చేశారు. రాష్ట్రం విభజన అనంతరం 42 శాతం తెలంగాణ ఉద్యోగు లతో పాటు ఆంధ్ర ఉద్యోగులకు ఫిట్‌మెంట్ చంద్రబాబు ఇచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పండుగలకు కానుకలు ఇచ్చారు. తిరువూరులో బీసీ వర్గాలు కూటమికి మద్దతు తెలపడం ఆనందదాయకమని... అభివృద్ధికి సోపానమని కృతజ్ఞతలు తెలిపారు.

## దెందులూరులో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా..

- మరోసారి అవకాశం కల్పించండి
- టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్
- కూటమి నేతలతో జోరుగా ఎన్నికల ప్రచారం

**దెందులూరు, మహానాడు**

దెందులూరు మండలంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయ కులతో కలిసి మంగళవారం టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దెందులూరు మండలం పెరుగుగూడెం, చల్ల చింతలపూడి, ముప్పవరం, సీతంపేట గ్రామాల్లో వారు పర్యటించారు. మహిళలు పూలు, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. అందరి ఆశీస్సులతో రెండు సార్లు నన్ను ఎమ్మెల్యేగా చేశారు. ఈ సారి కూడా గెలిపించాలని కోరారు. నామినేషన్ ర్యాలీ లోనే విజయాన్ని చూపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బాబు సూపర్6 పథకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపు నిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దెందులూరులో నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి కొనసాగి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సెక్రటరీ ఘంటసాల వెంకటలక్ష్మి, దెందు లూరు మండల పార్టీ అధ్యక్షుడు మాగంటి



నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), జనసేన నాయకులు కోటారు ఆదిశేషు, మండల కార్యదర్శి సత్తిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పరసా వెంకట రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దశరథ్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, టీడీపీ, బీజేపీ, జనసేన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## టీడీపీలోకి శృంగవరపుకోట వైసీపీ నేతలు

- చంద్రబాబు సమక్షంలో చేరిక

**శ్రీకాకుళం:**

శృంగవరపుకోటలో అధికార పార్టీకి చెందిన పలువురు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు మంగళవారం ఆ పార్టీని వీడారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో ఎంపీటీసీలు వలమూరి సూర్యనారాయణ శాస్త్రి (కొత్తవ లస), కొల్లి కృష్ణమూర్తి(కొత్తవలస), పెదిరెడ్ల పాత్రుడు(అర్ధన్నపాలెం), ఉగ్గిన రాంబాబు (కొత్త వలస)తో పాటు ఇతర నేతలు ఉన్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## మంగళగిరి చేనేత పూర్వ వైభవానికి కృషిచేస్తా..

- చేనేత మగ్గాలు ఆధునీకరిస్తాం
- మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం
- రెట్టించిన ఉత్సాహంతో అభివృద్ధి చేస్తా
- దక్షిణాదిలోనే అతిపెద్ద గోల్డ్ సెజ్‌కు చర్యలు
- ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

**మంగళగిరి:**

మంగళగిరిలో చేనేత మగ్గాలను అప్‌గ్రేడ్ చేసి ప్రస్తుతం వెయ్యిలోపు ఉన్న మగ్గాలను 5 వేలకు పెంచుతామని,



మంగళగిరి చేనేతకు పూర్వ వైభవం తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ వాసులతో మంగళవారం సమావేశమయ్యారు. తొలుత మంగళగిరికి చెందిన చేనేత ప్రముఖు డు జంజనం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. టౌన్ షిప్ వాసులతో లోకేష్ మాట్లాడుతూ చీరాల, ధర్మవరంలలో చేనేతలు తమ మగ్గాలను అప్ గ్రేడ్ చేసుకుని తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్నారు. మంగళగిరిలో మాత్రం గతంలో 20 వేలు ఉన్న మగ్గాలు ఇప్పుడు వెయ్యిలోపు తగ్గిపోయాయి. యువతరం ఈ వృత్తిలోకి రాకపోవడమే గాక పవర్ లూమ్స్ నుంచి చేనేతకు గట్టిపోటీ ఉంది. చేనేత మగ్గాలు అప్‌గ్రేడ్ చేసి మార్కెటింగ్ సౌకర్యం మెరుగుపర్చడానికి తాము ప్రయోగాత్మకంగా వీవర్స్ శాలను ఏర్పాటుచేశాం. ఈ మోడల్‌ను అమలుచేయడం ద్వారా చేనేతలను ప్రోత్సహించి 5 వేల మగ్గాలకు చేర్చి వారి ఆర్థిక స్థితిగతులను మార్చాలన్నదే నా లక్ష్యమని పేర్కొన్నారు.

### పన్నుల భారం తప్ప వసతులు లేవు

ప్రజలపై పన్నుల భారం మోపడానికే మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ ఏర్పాటుచేశారు తప్ప.. మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ కంటే ఇక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయ ని నారా లోకేష్ పేర్కొన్నారు. తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక యూనిట్ బేస్డ్ అభివృద్ధికి చర్యలు చేపడతామని వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ఆరోగ్యకేంద్రాలు, పార్కులు



ఏర్పాటుచేస్తాం. తర్వాత జోనల్ వారీగా పెద్దపెద్ద పార్కులు ఏర్పాటుచేస్తాం. 20 ఏళ్లకు సరిపడా దామాషా ప్రకారం భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ఈటీటీ ప్లాంట్ల ద్వారా శు ద్ధి చేసి చేసి వదులుతాం. కృష్ణానది నుంచి పైపు లైన్ ఏర్పాటు చేసి కొళాయిల ద్వారా అపార్ట్ మెంట్ వాసులతో సహా ప్రతి ఇంటికీ పైపులైన్ ద్వారా తాగునీరు అందిస్తాం. మంగళగిరిలో స్వర్ణకార వృత్తిపై అనేకమంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దక్షిణాదిలోనే అతిపెద్ద గోల్డ్ సెజ్ ఏర్పాటు చేసి మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తాం.

డిజైన్, ప్రొడక్షన్, టెస్టింగ్ వంటి సౌకర్యాలతో పాటు ల్యాబ్ డైమండ్స్ తయారీని ప్రోత్సహిస్తాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తాం. క్రిటికల్ ఇన్ ఫ్రా, సోషల్ ఇన్ ఫ్రాలను అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల



నిర్మాణం చేపట్టి తాడిపత్రి మోడల్‌లో పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటాం. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి మంగళగిరిని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని లోకేష్ చెప్పారు.

### లోకేష్ దృష్టికి టౌన్ షిప్ వాసుల సమస్యలు

ఈ సందర్భంగా కొండపనేని టౌన్ షిప్ వాసులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. మంగళగిరిలో చేనేతలకు మార్కెటింగ్ సౌకర్యాలతో పాటు రాయితీపై ముడిసరుకు ను అందజేయాలని కోరారు. దళితులకు గత ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పేద, మధ్య తరగతి విదేశీ విద్యాభ్యాసానికి బ్యాంకులు 11 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఇది మోయలేని భారంగా ఉంది.

గతంలో మాదిరిగా విదేశీ విద్య పథకాన్ని అమలుచేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఫ్రీ సెట్లు పెంచి పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తేవాలని, ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి చేయాలని కోరారు. దీనిక లోకేష్ స్పందిస్తూ మంగళగిరిలో చేనేతల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతాం. ఎస్సీలకు గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. అంబేద్కర్ విదేశీ విద్యను పునరుద్ధరించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలుస్తాం.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మెరిట్ కోటా పెంపుదలకు చర్యలు తీసుకుంటామని వివరించారు. మంగళగిరి ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రాబోయే ప్రజా ప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని లోకేష్ పేర్కొన్నారు.





జనం గుండె చప్పుడు
# మహానాడు
8
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024



## అచ్చమాంబను దర్శించుకున్న కన్నా

**పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మహానాడు:** సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామంలో మాతృశ్రీ అచ్చమాంబ తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా మంగళ వారం ఆలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.




చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థిగా మంగళవారం ప్రత్తిపాటి పుల్లారావు నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా జరిగిన ర్యాలీకి జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



**రాప్తాడు:** పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన మంగళవారం అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్‌లో స్థానిక టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## కూటమి అభ్యర్థులను గెలిపించండి

- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా

**విజయవాడ, మహానాడు:** కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, మచిలీపట్నం పరిశీల కులు లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాల యంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశాడని దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజలు కోలుకోలేని విధంగా నష్టపోయారన్నారు. పేర్నినాని మంత్రిగా నియోజవర్గానికి చేసింది శూన్య మన్నారు. ఆయన అవినీతి సంపాదనతో ప్రజలను కొనుక్కో వాలని చూస్తున్నాడన్నారు. కొల్లు రవీంద్ర నియో జక వర్గంలో సిమెంట్ రోడ్లు, పోర్టు నిర్మాణానికి సరిపోయే భూములను సమీకరించిన ఘనత దక్కుతుందన్నారు. 24న కొల్లురవీంద్ర నామినేషన్‌కు భారీఎత్తున తరలిరావా లని కోరారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్‌బాబు పాల్గొన్నారు.

## కాపుల ఆత్మీయ సమావేశంలో కన్నా, భాష్యం ప్రవీణ్

**పల్నాడు జిల్లా పెద్దకూరపాడు, మహానాడుం:** పెదకూరపాడు అమరావతి సత్యసాయి కళ్యాణ మండ పంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల తెలుగు దేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కాపుల ఆత్మీయ సమా



వేశంలో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, పెద్దకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఎన్నికల్లో కూటమి విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి కార్యకర్తల జోలికొస్తే తాటతీస్తాం..

- నీ ఉడత ఊపులకు ఎవరూ భయపడరు
- ఐదేళ్లలో నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలి
- తిరుగులేని మెజార్టీతో గెలవబోతున్నాం
- చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

**పల్నాడు జిల్లా చిలకలూరిపేట, మహానాడు** కూటమి కార్యకర్తల జోలికొస్తే తాటతీసి పంపిస్తారని చిలకలూరి పేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. ఆయన మంగళవారం భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నియోజ వర్గంలో అవాకులు, చవాకులు పేలుతున్న వైసీపీ చెంచాలు తమజోలికి రావద్దని హితవుపలికారు. చిలకలూరిపేట గడ్డ తన అడ్డ అన్న కావేటి మనోహర్ నాయుడు ఉడుత ఊపులకు భయపడే పనే లేదని, అసలు అలాంటి వారికి కౌంటర్ కూడా ఇవ్వాల్సిన అవసరమే లేదన్నారు. కనీసం నియోజ కవర్గం సరిహద్దులు తెలియని వ్యక్తులు వచ్చి ఇవాళ అది చేస్తాం, ఇది చేస్తామంటే నమ్మడానికి ఇక్కడి ప్రజలు ఎంతమాత్రం సిద్ధంగా లేరన్నారు. 25 ఏళ్లుగా నియోజకవర్గంతో సంబంధాలు ఉన్నాయి. ఇది ప్రత్తిపాటి బ్రాండ్...నిన్న గాక మొన్న వచ్చాడో లేదో చాలా పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. చిలకలూరిపేట వాసులను బెదిరించేంత ధైర్యం ఎక్కడినుంచి వచ్చిందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌కే ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడిన సందర్భంలో వాళ్ల ఆటలు సాగే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యమంత్రిగా జగన్, మంత్రిగా విడదల రజిని ఐదేళ్లలో ఏం చేశారో చెప్పిన తర్వాతనే మనోహర్ నాయుడు ఇక్కడ ఓటు అడగాలని డిమాండ్ చేశారు. గత ఎన్నిక ల్లో ఎందుకు తప్పు చేశామా అని ఇవాళ నామినేషన్‌కు వచ్చిన ప్రజలు చూపెట్టారని అన్నారు. ఇక్కడ అరాచకాలు చేయాలంటే చిలకలూరిపేట ప్రజలు సహించరని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో



చిలకలూరిపేటలో అత్యధిక మెజార్టీతో గెలిచి తీరుతామని స్పష్టం చేశారు. చిలక లూరిపేట జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ మాట్లాడుతూ ప్రత్తిపాటిని, తెదేపా కార్యకర్తలను అంతుచూస్తానని మనోహర్ నాయుడు ఇష్టారీతిన మాట్లాడు తున్నారని.. అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటు దన్నారు. ఇక్కడి మంత్రి గుంటూరుకు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని కోరారు.

# మహిళాభ్యుదయం చంద్రబాబుతోనే సాధ్యం

- కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం
- నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ పిలుపు

**పల్నాడు జిల్లా నరసరావుపేట, మహానాడు:** నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో మహాశక్తి ప్రతినిధులతో మంగళవారం టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తిని మహాశక్తిగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని తెలిపారు.

నాడు ఎన్టీఆర్ మహిళలకు విద్యలో రిజర్వేషన్లు, ప్రత్యేక యూనివర్శిటీ, ఆస్తిలో వాటా కల్పించారు. చంద్రబాబు వచ్చాక రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇచ్చారు. మహిళల పొదుపు కుటుంబానికి అండగా ఉండే లక్ష్యంతో డ్వాక్రా స్థాపించారు. దీపం పథకంతో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి పొగ రహిత వంటిల్లు సాకారం చేశారు. ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రణాళిక



రూపొందించారు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళలకు అండగా నిలిచారు. కలలకు రెక్కలు ద్వారా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదిగేందుకు తోడ్పాటు అందించబోతున్నారు. మహిళా సాధి కారత చంద్రబాబుతోనే సాధ్యమని, కూటమిని గెలిపించాలని కోరారు.

# ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

- టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్

**నరసరావుపేట, మహానాడు:** పల్నాడు జిల్లా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మంగళవారం రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల వైసీపీ పాలన లో అభివృద్ధి శూన్యమని, పల్నాడు జిల్లా ప్రజలు ఏడు నియోజకవర్గాలు వైసీపీకి పట్టం కట్టడం తో దానికి ప్రతీకార చర్యగా భూ కబ్జాలు, భౌతిక దాడులు, రాజకీయ హత్యలు, అత్యాచారాలు వంటివి రోజురోజుకు ఎక్కువవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ మంత్రి నోటి పారుదల శాఖ మంత్రిగా మారారని, పోలవరం, వెలుగొండ వంటి ప్రాజెక్టుల నిర్మాణం ఊసే లేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ సోదరుల సంక్షేమ పథకాలు రద్దు చేసిన నమ్మక ద్రోహి జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. అంబేద్కర్ విదేశీ విద్య వంటి పథకాలను రద్దు చేసి దళిత ద్రోహిగా నిలిచిపోయారని విమర్శించారు.



# నరేంద్రవర్మ కోసం కదిలిన పసుపు దండు

- బాపట్లలో అశేష జనవాహినితో భారీ ర్యాలీ
- విజయోత్సవ వేడుకలను తలపించిన నామినేషన్
- కూటమి ప్రభంజనంతో అధికార పార్టీలో వణుకు

**బాపట్ల, మహానాడు:** బాపట్ల కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మంగళవారం నామినేషన్ సందర్భంగా పసుపు దండు కదంతొక్కింది. నామినేషన్‌కు ముందు భారీ ర్యాలీ జరిగింది. నియోజకవర్గంలో జగన్ పాలనలో విసిగిపోయి మార్పు కోరుకుంటున్న ప్రజానీకం ఈ భారీ ర్యాలీలో భాగస్వాములై అభిమానాన్ని చాటుకున్నారు. పల్లెల నుంచి వేలాదిగా ప్రజలు స్వచ్ఛం దంగా తరలివచ్చారు. పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు లక్ష్మీ నృసింహుని దేవాలయంలో పూజల అనంత రం వందలాది కార్లు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ ప్రారంభమైంది. ఆయా గ్రామాల నుంచి ఈ ర్యాలీలో పెద్దఎత్తున తరలి రావటంతో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర వాహనాలతో కిక్కిరిసిపోయాయి. నియోజకవర్గ ప్రజలు మొత్తం రోడ్డెక్కారా అన్న విధంగా జాతీయ రహదారి మొత్తం పసుపుమయంగా మారింది. పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామంలో భగలాముఖి అమ్మవారి దివ్య ఆశీస్సులు అందుకున్న వర్మ అక్కడి నుంచి రెడ్డి పాలెం సెంటర్ కు రాగానే తెలుగు యువత అధ్యక్షుడు కలకోట కిషోర్ రెడ్డి, శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ప్రజలు ఆయన వెంట సాగారు. తండోపతండాలుగా రావటంతో నామినేషన్ ఘట్టం విజ యోత్సవ వేడుకలను తలపించింది. అన్నం సతీష్ ప్రభాకర్ సహకారం, జనసేన పార్టీ నాయ కుల కోలాహలం, వర్మ మంచితనం, ప్రభుత్వంపై వ్యతిరేకత కలబోసి ఈ కార్యక్రమం విజయ వంతం కావటానికి కారణమయ్యాయి.



నామినేషన్ అనంతరం వేగేశన నరేంద్రవర్మ మీడియాతో మాట్లాడుతూ జగన్ పాలనలో ఆంధ్రరాష్ట్రం అప్పుల పాల్కెందని విమర్శించారు.

నియోజక వర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, అంతా అవినీతిమయమైందని దుయ్యబట్టారు. తనను గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని కోరారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఐదేళ్లు నగరంలో తాగునీటి సమస్య ఉండదు

- వైసీపీ నాయకుల మేతతో ప్రజలు విసిగిపోయారు
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిధులు బొక్కారు
- నెలవారీ వసూళ్లలో 'విడదల' అవినీతి పర్వం
- గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్
- పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం

**గుంటూరు, మహానాడు:** గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు రాబోయే ఐదేళ్లలో నీటి సమస్య ఉండదు. ఇది పెమ్మసాని హామీ. సాధారణంగా పదేళ్లలో రావాల్సిన వ్యతిరేకతను రజనీ మూడేళ్లలోనే మూట గట్టుకున్నారు. అందుకే నియోజకవర్గం నుంచి పారిపోయి గుంటూరుకు చేరారు అని గుం టూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నగరంలోని పశ్చిమ నియో జకవర్గం 39వ డివిజన్‌లో అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవితో కలిసి మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నేతాజీ నగర్, ఉద్యోగ నగర్, క్రాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలు స్పందిస్తూ నిత్యం తాగునీరు అందడం లేదని, పారుదల లేని డ్రైనేజీ, మురుగుతో నిండిపోయిన సైడ్ కాలువల వల్ల పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నామని పెమ్మసాని ముందు వాపోయారు.

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో అవినీతి బయటపెడతా

ఆయన స్పందిస్తూ 2014–19 మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అందిన నిధుల ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలయ్యాయని, అయితే మధ్యలో అవినీతి అధికా రులు, నాయకుల కారణంగా ఆ పనులు అటకెక్కాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను కొందరి అకౌంట్లకు మళ్ళించే ప్రయత్నాలు జరిగాయని, ఎన్నికల తర్వాత పూర్తి వివరాలు బయటపెడతానని స్పష్టం చేశారు. గుంటూరులో ప్రస్తుతం పేరుకుపోయిన నీటి సమస్యల పరిష్కారం కోసం కొత్తగా నిధులు తేవాల్సిన పనిలేదని, అందుబాటులో ఉన్న సాంకేతికతను, సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోగలిగితే చాలన్నారు. రాబోయే 8–10 నెలల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేలా చూస్తానని తెలిపారు.

### అవినీతి సొమ్ముతో ఆమె రాజకీయాలు

వైసీపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థిని రజనీపై మూడేళ్లకే అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని, ఆ కారణంతోనే మూడేళ్లకే



చిలకలూరిపేట నియోజకవర్గం విడిచిపెట్టి గుంటూరుకు చేరుకు న్నారని పెమ్మసాని తెలిపారు. కేబుల్ టీవీ, గ్రానైట్, రేషన్, అక్రమ కట్టడాలు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు.. ఇలా కనపడ్డ ప్రతి రంగం నుంచి నెల నెలా లక్షలకు లక్షలు అక్రమం గా వసూలు చేస్తున్నారని విమర్శించారు. అలా సంపాదించిన అవినీతి సొమ్ముతో ఫ్లెక్సీలు, వేయించి రాజకీయాలు చేయాలనే ఆలోచనతో ఆ నాయకురాలు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

### 30 ఏళ్లు వెనక్కి రాష్ట్రం: గల్లా మాధవి

రాష్ట్రంలో జరుగుతున్న అసమర్థ పాలన వల్ల ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే రాజ్యమేలుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తమ ఇల్లు, వాకిళ్లు వదులుకుని పక్క రాష్ట్రాలకు వెళ్లిపోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ దుర్మార్గపు పరిస్థితి నుంచి మార్పు తీసుకురావాలి. పరిశ్రమలను తీసుకువచ్చి ఉద్యోగావకాశాలను కల్పిం చాలి.

ఈ పర్యటనలో టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్‌యాదవ్, ఉగ్గిరాల సీతారామయ్య, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, 42వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీనివాసరావు(బుజ్జి), 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ రుస్తుం బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**పిఠాపురం:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మంగళవారం భారీ ర్యాలీతో వెళ్లి పిఠాపురం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వర్మ, ఆయన సతీమణి హారతులిచ్చారు. నాగబాబు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 24, ఏప్రిల్ 2024



# జగన్ రెడ్డి కొవ్వు కరిగించాల్సిన బాధ్యత ప్రజలదే

- జగన్ రెడ్డి బలుపు అణిచేందుకు ప్రజలు సిద్ధం
- తమ్మినేని నియోజకవర్గం మొత్తాన్ని ఊడ్చేశాడు
- ఉద్యోగుల బదిలీలకు రేట్ ఫిక్స్ చేశాడు
- నాగావళి, వంశధార నదుల్లోని ఇసుక మొత్తం ఊడ్చేస్తున్నాడు
- గంజాయి, డ్రగ్స్ జగన్ రెడ్డి బ్రాండ్.. ఐటీ, డీఎస్సీ, ఏపీపీఎస్సీ ఉద్యోగాలు నా బ్రాండ్
- రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టాలనే లక్ష్యంతోనే కూటమిగా వస్తున్నాం
- మద్య నిషేధం పేరుతో ఓట్లేయించుకుని మద్యం వ్యాపారం మొదలు పెట్టాడు
- 19 రోజులు కూటమి కోసం పని చేయండి.. మీ భవిష్యత్తుకు నాదీ గ్యారెంటీ
- 9 గ్యారెంటీలతో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించా
- వంశధార నుండి పెన్నా వరకు అనుసంధానించి ప్రతి ఎకరాకు నీరిస్తా
- బిర్యానీ.. క్వార్టర్ బాటిల్.. నోటు ఇచ్చినా జగన్ సభలకు జనం లేరు
- బుల్లెట్ కూన దెబ్బకు స్లీపింగ్ సీతారాం పని అయిపోయింది
- ఆముదాలవలస బుల్లెట్ కూన రవిని, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ రాముని మరోసారి గెలిపించుకోండి
- ఆముదాలవలస ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**ఆముదాలవలస,మహానాడు:**

కనుచూపు మేరలో కిక్కిరిసిన జనాన్ని చూస్తుంటే రేపు ఎన్నికల్లో తమ్మినేనికి చూపించబోయే సినిమా ఇక్కడే కనిపిస్తోంది. ప్రజాగళానికి ఆముదాలవలస కదిలొచ్చింది. యుద్ధానికి సిద్ధమా అని అడుగుతున్నా. ఇక్కడి దమ్మాబుష్ నేత పని అయిపోయింది. ఈ తమ్మినేని ఎన్ని డ్రామాలాడుతాడో ఆడనీ. ఇంకా 19 రోజులే. మనం కొట్టే దెబ్బకు, ప్రజా తీర్పుకు ఒడిశాకు పారిపోవడం తథ్యం. ఎక్కడకు పోయినా పట్టుకొస్తా. చేసిన పాపాలు, తప్పులకు ప్రజా కోర్టులో శిక్షించడం తథ్యం. ఇలాంటి వ్యక్తి స్పీకర్‌గా ఉండే అర్హత ఉందా? ముఖ్యమంత్రి చెప్పే పనులకు గంగిరెద్దులా తలూపడం తప్ప చేసిందేమైనా ఉందా?

సైకో మాటలకు తలూపి స్పీకర్ స్థానాన్ని అప్రతిష్టపాలు చేశాడు. తమ్మినేని నియోజకవర్గం మొత్తాన్ని ఊడ్చేశాడు. ఏ పని చేయాలన్నా వారి ఇంట్లో వారికి బంగారు కానుకలు సమర్పించాల్సిందే. నాగావళి, వంశధార నదుల్లోని ఇసుక మొత్తం ఊడ్చేస్తున్నాడు. ఇక్కడి వారికి ఇసుక దొరకదు. కానీ కావాల్సినంత విశాఖకు తరలిస్తున్నాడు. ఉద్యోగుల బదిలీలకు రేట్ ఫిక్స్ చేశాడు. చెప్పేవన్నీ నీతులు.. చేసేవన్నీ బూతులు. ఇలాంటి దుర్మార్గ, నీచ నాయకుడిని ఎప్పుడూ చూడలేదు.

రాష్ట్రంలో 40 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నాను. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. కానీ, ఇలాంటి పనికిమాలిన దద్దమ్మ ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు. అవినీతి తప్ప అభివృద్ధి చేతకాని పాలన ఇప్పుడే చూశాను. ఆముదాలవలస బుల్లెట్ మన కూన రవికుమార్. అతనికి ప్రజల్లో ఉన్న స్పందన ఇక్కడకు వచ్చిన జనాన్ని చూస్తేనే అర్థమైపోయింది. ప్రజలు ఎంత కసిగా ఉన్నారంటే.. ఎప్పుడు ఎన్నికలొస్తాయా.. కసి తీర్చుకుందామా అని ఎదురు చూస్తున్నట్లుంది మిమ్మల్ని చూస్తుంటే. సైకో బస్సు వేసుకుని వస్తున్నాడు. ధైర్యం ఉంటే.. ఆముదాలవలసలో నాలా ఇలాంటి ఒక సభ పెట్టు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు. అప్పుడు ఓట్లు అడుగు.

బిర్యానీ పెట్టి, హాఫ్ బాటిల్ ఇచ్చి, రూ.500 ఇచ్చి జనాన్ని తెచ్చుకుంటే ఓట్లు పడవని తెలుసుకోవాలి. ఈ సైకో ఉత్తరాంధ్రకు ఏం చేశాడని ఇక్కడకు వస్తున్నాడో సమాధానం చెప్పాలి. ఒక్క ఎకరాకు నీరిచ్చాడా? ఒక్క గ్రామానికి తాగునీరిచ్చాడా? మహేంద్రతనయ ఆఫ్ షోర్ ప్రాజెక్టుకు రూ.550 కోట్లు ఇచ్చి సగానికి పైగా పనులు పూర్తి చేస్తే.. జగన్ రెడ్డి రూపాయి ఖర్చు చేయకుండా ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లు తయారు చేశాడు.

టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే వంశధార నాగావళి అనుసంధానం పూర్తయ్యేది. ఆముదాలవలసలో ప్రతి ఎకరానికి నీరిచ్చే అవకాశం ఉండేది. గతంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై రూ.2000 కోట్లకు పైగా ఖర్చు చేశాను. మిస్టర్ జగన్ రెడ్డీ.. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై ఎంత ఖర్చు చేశావో సమాధానం చెప్పు. ఒక్క రోడ్డేశావా? ఒక్క పరిశ్రమ తెచ్చావా? ఒక్క కాలేజీ పెట్టావా? బటన్ నొక్కి రూ.10 ఇచ్చి రూ.100 నొక్కేస్తున్న దొంగ, గజదొంగ ఈ జగన్ రెడ్డి.

జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయిలో ఉందంటే.. గుంటూరుకు చెందిన కోవూరు లక్ష్మి అనే మహిళ మహిళలపై జరుగుతున్న అరాచకాలపై పోరాడింది. ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు జడ్జిని కలిసేందుకు ఢిల్లీ వెళ్లినా ఫలితం లేకపోవడంతో బొటనవేలు నరుక్కుని నిరసన తెలిపింది. నా బొటన వేలు పోయినా బాధపడలేదు. కానీ, నా ఆడబిడ్డలకు జరిగిన అన్యాయంపై ఇంకా ఆవేదన చెందుతోంది. ఇలాంటి పాలకులు



మళ్లీ అధికారంలోకి వస్తే.. మన ధన మాన ప్రాణాలకు రక్షణ ఉంటుందా? బయటకు రాగలమా? ఒక విధ్వంసకారుడు, ఒక అహంకారి, ఒక సైకోని కలిపితే జగన్ రెడ్డి.

పవన్ కళ్యాణ్ గురించి జగన్ రెడ్డి ఏదేదో వాగుతున్నాడు. నెత్తిన రూపాయి పెడితే దమ్మిడీకి కూడా అమ్ముడుపోని వ్యక్తి జగన్ రెడ్డి. ఒళ్లంతా కొవ్వెక్కిపోయిన జగన్ రెడ్డి కొవ్వు కరిగించాల్సిన బాధ్యత ప్రజలంతా తీసుకోవాలి. జగన్ రెడ్డి బలుపు మొత్తాన్ని తీర్చే బాధ్యత ప్రజలు తీసుకోవాలి. ఒక్క ఛాన్స్ అన్నాడు. ముద్దులు పెట్టాడు. నెత్తిన చెయ్యి పెట్టాడు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి పిడిగుద్దులు గుద్దుతున్నాడు. ప్రతి ఒక్కరి జీవితాలను చిధిమేశాడు.



కూటమి నాయకులంతా కలిసి వస్తున్నది ప్రజల కోసం. రాష్ట్ర భవిష్యత్తు కోసం. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం. ఆడబిడ్డలకు రక్షణ కల్పించడం కోసం. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో కలిసి వచ్చాం. ఐదేళ్లలో 13 లక్షల కోట్లు అప్పు చేసిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. నేను రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేశానో హైదరాబాద్‌ని చూస్తే అర్థమవుతుంది. ఈ రోజు హైదరాబాద్ ఈ స్థాయిలో నిలబెట్టిందెవరు? అదే విధానంతో అమరావతి నిర్మాణంతో ఉద్యోగాలు, ఉపాధి, ఆదాయం సృష్టించాలనుకున్నాను. పోలవరంతో వ్యవసాయాన్ని పండగ చేయాలనుకున్నాను. దేశంలో ఎక్కువ రైతు అప్పులున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానం, రైతు ఆత్మహత్యలు, కౌలు రైతుల ఆత్మహత్యల్లోనూ తొలి మూడు స్థానాల్లో ఉన్నామంటే ఈ దుర్మార్గుడు వ్యవసాయాన్ని ఎంతలా దిగజార్చాడో అర్థం చేసుకోండి.

కూటమి అధికారంలోకి రాగానే.. రైతు రాజుగా మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తాను. ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తా.



గిట్టుబాటు ధరలు, పంటల బీమా అమలు చేస్తాం. ధాన్యం కొనుగోలును సరళతరం చేస్తాను. హార్టీకల్చర్, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వ్యవస్థను పునరుద్ధరిస్తాను. సోలార్ వ్యవసాయ బోర్లు మోటార్లు బిగిస్తాను. గతంలో సేంద్రీయ వ్యవసాయంతో సాగుఖర్చు తగ్గించి రైతుని ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటాను. రైతుకు ఆదాయం పెంచుతాను.

జగన్ రెడ్డి బాదుడు నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకుంటా. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు బాదాడు. నేను విద్యుత్ మిగులు ఉండేలా తయారు చేస్తే, కమిషన్ల కోసం కరెంటు కొనడం మొదలెట్టాడు. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యమిస్తాను. చెత్త పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి. పెట్రోల్ డీజిల్ ధరలపై పన్నులు నియంత్రిస్తాను.

మద్య నిషేధం పేరుతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మద్యం ప్రియుల బలహీనతను అర్థం చేసుకుని.. దోచుకుంటున్నాడు. రూ.60 ఉన్న క్వార్టర్ రూ.200 చేసి పీక్కుతింటున్నాడు. ఈ మద్యం తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. డబ్బుల కక్కుర్తి కోసం మహిళల మాంగళ్యాలు తెంచండి. మద్యం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని తయారీ, డిస్ట్రిబ్యూషన్, అమ్మకం మొత్తం తన చేతుల్లో పెట్టుకుని ఖజానా నింపుకుంటున్నాడు. చిన్న చిన్న షాపుల్లో కూడా డిజిటల్ పేమెంట్లు ఉన్నాయి. కానీ, మద్యం షాపుల్లో మాత్రం క్యాష్ పేమెంట్లు చేస్తూ.. ఆ సొమ్మును తాడేపల్లికి తరలిస్తున్నాడు. మద్యం పేరుతో ప్రజల నుండి పీల్చిన ప్రతి రూపాయిని కక్కిస్తాను.

ప్రజల ఆస్తిని, సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రిని ఎక్కడైనా చూశారా? ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టినోడిని వదిలేద్దామా? మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతాని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నాడు. ప్రశ్నించండి. మద్య నిషేధం చేయకుండా ఏ మొహం పెట్టుకుని వచ్చావని నిలదీయండి. జగన్ రెడ్డి చేసిన పనికి.. మరో పాతికేళ్లపాటు మద్య నిషేధం సాధ్యం కాదు. ఎవడిచ్చాడు ఆ హక్కు? రూ.13 లక్షల కోట్ల అప్పు చేశాడు. ఒక్కో కుటుంబంపై రూ.10 లక్షలకు పైగా అప్పుంది. రేపు ఓడిపోయాక ఎటు పోతాడో అతనికే తెలియదు. కానీ, దాన్ని కట్టాల్సింది మనమే. మనకి 175 సీట్లు గెలుస్తున్నాం. వైనాట్ పులివెందుల నినాదంతో ముందుకు వెళ్తున్నాం. పులివెందులలో ఏమని ఓటు అడుగుతావని ప్రశ్నిస్తున్నా. గొడ్డలి చూపించి ఓట్లు అడుగుతావా అని నిలదీస్తున్నా.

యువతకు ఉద్యోగాలిచ్చానని జగన్ రెడ్డి చెబుతున్నాడు. మటన్ కొట్టు దగ్గర, ఫిష్ మార్టులో ఉద్యోగాలు చూపిస్తున్నాడు. నేనుంటే ఐటీ ఉద్యోగాలు. టీచర్ ఉద్యోగాలొస్తాయి. నేను అధికారంలోకి వస్తే.. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. నేను ముఖ్యమంత్రి ఎప్పుడవుతానా.. ఎప్పుడు ఉద్యోగాలొస్తాయా అని ఎదురు చూస్తున్నారు. జాబురావాలంటే బాబు రావాలి. గంజాయి కావాలంటే జగన్ రెడ్డి రావాలి. గంజాయి జగన్ రెడ్డి బ్రాండ్. మన బ్రాండ్ ఉద్యోగాలు. అందుకే హామీ ఇస్తున్నా.. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతా. నేనేం చేశానని ఈ తిక్కలోడు అడుగుతున్నాడు.

14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు నిర్వహించా. ఐదేళు ముఖ్యమంత్రిగా ఏం చేశావో చెప్పు. నేను ఈ రోజు హామీ ఇస్తున్నా.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తా. మరోవైపు.. ఎమ్ఎన్సీల్లో ఉద్యోగాలు పొందేలా చొరవ తీసుకుంటాను. వర్క్ ఫ్రం హోం సదుపాయంతో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాను. ఫస్ట్ టైం ఓటర్స్.. మీ భవిష్యత్తు కోసం ఓటు వేయండి. తుపాను మాదిరిగా యువతలో ఉత్సాహం రావాలి. సరిగ్గా 19 రోజులు కూటమి కోసం పని చేయండి. యువత ప్రపంచంలోనే శక్తివంతమైన యువతగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటాను.

నాగావళి వంశధార గోదావరి కృష్ణా పెన్నా నదుల్ని అనుసంధానిస్తే.. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరిచ్చే అవకాశం ఉంటుంది. అది నా కల. అది అసాధ్యం కాదు. నీటి సమస్య పరిష్కరిస్తే మనల్ని మించే రాష్ట్రం ఎక్కడా ఉండదు. చదువులు చెప్పాల్సిన టీచర్లను మద్యం షాపుల ముందు కాపలా పెట్టాడు. మనం ఉపాధ్యాయులందరికీ గురువు స్థానం ఇవ్వాలని నేను చూశాను. ఉద్యోగుల్ని, ఉపాధ్యాయుల్ని బెదిరిస్తున్నాడు. జగన్ రెడ్డికి ఉద్యోగస్తులు ఓటేస్తే.. ఇకపై రివర్స్ పీఆర్సీతో జీతాలు తగ్గించే పరిస్థితి వస్తుంది. ఐదేళ్లు మిమ్మల్ని ఎలా చిత్రహింసలు పెట్టాడో గుర్తుందా? టీచర్లు, అంగన్వాడీ టీచర్లను వేధించాడు.

సూపర్ సిక్స్ తీసుకొచ్చాను. ఆస్తిలో సమాన హక్కు కల్పించిన పార్టీ తెలుగుదేశం. కానీ, జగన్ రెడ్డి చెల్లెలికి ఆస్తిలో హక్కివ్వకుండా బయటకు గెంటేశాడు. తిరిగి వేధింపులకు గురి చేస్తున్నాడు. ఎంత పేదవాడైనా.. తన చెల్లి లేదా అక్క కోసం అండగా నిలుస్తాడు. కానీ, ఈ దుర్మార్గుడు చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా వేధిస్తున్నాడు. గతంలో డ్వాక్రాతో ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాను. దీపం పథకం, పసుపు కుంకుమ లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాం.

తల్లికి వందనంతో బడికి వెళ్లే ప్రతి బిడ్డకు రూ.15 వేలు చొప్పున అందించి మెరుగైన విద్య అందించే బాధ్యత నాది. ఆడబిడ్డ నిధితో ప్రతి మహిళకూ నెలకు రూ.1500 చొప్పున అందిస్తా. ఆ సొమ్ముతో స్వయం ఉపాధి పొందే మార్గం చూపిస్తా. ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాను. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తాను. చంద్రన్నే మా డ్రైవర్ అని గుర్తుంచుకోండి. రాబోయే రోజుల్లో భవిష్యత్ మహిళలదే. ప్రపంచానికి మన తెలుగు మహిళల సత్తా చాటి చెప్పే బాధ్యత తీసుకుంటాను.

పింఛన్లు ప్రారంభించిందే ఎన్టీఆర్. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది నేనే. మళ్లీ అధికారంలోకి వస్తే రూ.4000 ఇస్తా. ఏప్రిల్ నుండే అమలు చేస్తానని ప్రకటిస్తున్నా. మూడు నెలల వరకు పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి తీసుకునేలా, రాష్ట్రంలో ఎక్కడైనా తీసుకునే సదుపాయం కల్పిస్తా. దివ్యాంగులకు నెలకు రూ.6000 చొప్పున పెన్షన్ ఇస్తున్నా.

అధికారంలోకి రాగానే.. రాష్ట్రంలోని రోడ్లపై సమీక్షించి పనులు ప్రారంభిస్తాను. శ్రీకాకుళం-ఆముదాలవలస రోడ్డు పూర్తి చేసి చూపిస్తాను. మన ఆలోచన ముఖ్యం. సంపద సృష్టించాలంటే ఆలోచన కావాలి. ఆలోచన సరైనది ఉంటే అభివృద్ధి ఆటోమేటిగ్గా జరుగుతుంది.

రేషన్ షాపుల్లో గతంలో 8 రకాల సరుకులు, పండుగ కానుకలు అందించాం. కానీ నేడు బియ్యం తప్ప ఇంకేమైనా వస్తున్నాయా? అది కూడా కేంద్రం ఇచ్చే బియ్యాన్ని మాత్రమే ఇస్తున్నాడు. కేంద్రం ఇళ్ల కోసం ఇచ్చే రూ.1.50 లక్షలు, నరేగా రూ.30 వేల సొమ్మును ఇస్తూ తన ఘనతగా చెబుతున్నాడు. అన్న క్యాంటీన్లు, చంద్రన్న బీమా, విదేశీ విద్య లాంటి పథకాలు ఎందుకు రద్దు చేశావో సమాధానం చెప్పమని ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు ఇళ్ల పట్టాలు వచ్చిన వారి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాను. అందరికీ 2 సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించే బాధ్యత నాది. టిడ్కో ఇళ్లు పేదలకు అందించే బాధ్యత నాది.

జగన్ రెడ్డి చేతుల్లో నష్టపోయిన రాష్ట్రాన్ని ప్రతి ఒక్కరూ ఏకమై కాపాడుకోవాలి. రాష్ట్రం ఏస్థాయి సంక్షోభంలో ఉందో అర్థం చేసుకోవాలి. బటన్ నొక్కడం గొప్ప కాదు. అమ్మమ్మ నానమ్మలు కూడా బటన్ నొక్కగలరు. కానీ, సంపద సృష్టించి, ఆదాయం సృష్టించి, ఉద్యోగాలివ్వడం నా బ్రాండ్. ఉత్తుత్తి బటన్లు నొక్కడం జగన్ రెడ్డి బ్రాండ్. ఏదో ఇస్తున్నా అంటున్నాడు. ప్రజలు ఇచ్చిన పన్నుల్లోంచి రూ.10 ఇచ్చి అదేదో తన తాత ఆస్తిలో నుండి ఇస్తున్నట్లు చెబుతున్నాడు.

నాగావళిపై వంతెన, వంశధారపై పురుషోత్తపురం వద్ద వంతెన, ఆముదాలవలసలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మిస్తాను. నారాయణపురం రీ మోడ్రనైజేషన్ పనులు పునరుద్ధరిస్తా. నాగావళి నుండి పొందూరు మండలానికి తాగునీటి కోసం రూ.42 కోట్లు ఇచ్చాం, బూర్జ మండలానికి రూ.48 కోట్లు, ఆమదాలవలసకు రూ.40 కోట్లు కేటాయించాను. కానీ, జగన్ రెడ్డి ఆ పనులన్నీ నిలిపేశాడు. అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తాను. వంశధార-నాగావళి అనుసంధానం, వంశధార ఫేజ్-2 పూర్తి చేసే బాధ్యత నేను తీసుకుంటాను.

ఆముదాలవలస బుల్లెట్ కూన రవి ఒకవైపు.. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ ఎర్రన్న వారసుడు మరోవైపున్నారు. ఈ ఇద్దరినీ అప్పగిస్తున్నా. వీరిద్దరినీ మరోసారి చట్ట సభలకు పంపించేందుకు సిద్ధం కావాలని కోరుతున్నా. మీ స్పందన చూస్తే.. అటువైపు వ్యక్తికి గుండె వణకాలి. ప్రజాగళం సభల్ని చూస్తుంటే.. జనం జగన్ రెడ్డిపై ఎంత కసితో ఉన్నారో కళ్లకు కనిపిస్తోంది.

కొండనైనా బద్దలు చేస్తాననే ధైర్యం కలుగుతోంది. నాకు పదవి కాదు.. ప్రజల జీవితాలు ముఖ్యం. వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పని చేస్తా. దేశంలో, ప్రపంచంలో తెలుగువారిని అగ్రస్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష. ప్రతి క్షణం నా ఆలోచన రాష్ట్రఅభ్యున్నతి కోసమే. కూటమిని గెలిపించండి. ప్రజాస్వామ్యాన్ని, ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాను.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144